www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 3 సంచిక -207 గురువారం 30 అక్టోబర్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545



## రఫేల్ యుద్ధ విమానంలో రాష్ట్రపతి విహారం

**అంబాలా ఎయిర్‌బేస్‌లో గగన విహారం**

**హర్యానాలోని అంబాలా ఎయిర్‌బేస్‌లో ప్రత్యేక సార్టీ**

**పైలట్ యూనిఫాంలో గగన విహారం చేసిన భారత ప్రథమ పౌరురాలు**

**వాయుసేన సామర్థ్యాలపై విశ్వాసాన్ని చాటిన రాష్ట్రపతి**

**'ఆపరేషన్ సిందూర్'లో రఫేల్ జెట్ల కీలక పాత్ర**

**గతంలో సుఖోయ్-30 విమానంలోనూ ప్రయాణించిన ముర్ము**

**అక్టోబర్ 29 ప్రజావినికిడి,**
రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బుధవారం రఫేల్ యుద్ధ విమానంలో ప్రయాణించారు. హర్యానాలోని అంబాలా వాయుసేన స్థావరం నుంచి ఆమె ఈ ప్రత్యేక సార్టీలో పాల్గొన్నారు. ఇటీవల జరిగిన పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతిస్పందనగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'లో కీలక పాత్ర పోషించిన రఫేల్ జెట్‌లో రాష్ట్రపతి ప్రయాణించడం

మిగతా 2లో.



## పెనువిపత్తును మిగిల్చిన మొంథా

**ఏరియల్ సర్వే ద్వారా పరిస్థితిని సమీక్షించిన సిఎం**

### పలు జిల్లాల్లో వరి, ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి

**రాష్ట్రానికి తీవ్రమైన నష్టం జరిగింది**

**ఆస్తి నష్టం చాలా వరకు తగ్గేలా చర్యలు తీసుకున్నాం**

**నష్టపోయిన రైతులను, కౌలు రైతులను ఆదుకుంటాం**

**సత్వర నివేదికలు సిద్ధం చేసి కేంద్రానికి పంపిస్తాం**

**పునరావాస కేంద్రంలో ప్రజలను పరామర్శించిన చంద్రబాబు**

కొనసీమ,**అక్టోబర్ 29 ప్రజావినికిడి,**
మొంథా తుపాను పెనువిపత్తని.. రాష్ట్రానికి తీవ్రమైన నష్టం జరిగిందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో బుధవారం ఆయన ఏరియల్ సర్వే నిర్వహించారు. అనంతరం రోడ్డుమార్గంలో వెళ్లి అంబేడ్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం ఓడలరేవులో పునరావాస కేంద్రాన్ని పరిశీలించి, తుపాను బాధితులను పరామర్శించారు. బాధితులకు నిత్యావసరాలు, పరిహారం అందించారు. ఈ సందర్భంగా సీఎం మీడియాతో మాట్లాడుతూ..మొంథా తుపానుపై ముందుగానే ప్రణాళిక సిద్ధం చేసుకున్నాం. గతంలో తుపానుల సమయంలో పనిచేసిన అనుభవం నాకు ఉంది. ముందు జాగ్రత్తలు తీసుకుని ప్రాణనష్టం లేకుండా చూశాం.

మిగతా 2లో.



## రాష్ట్రంలో పాలన పడకేసింది

**ఏ వర్గం ప్రజలూ సంతోషంగా లేరు**

**జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పండి : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



**హైదరాబాద్అక్టోబర్ 29 ప్రజావినికిడి,**
రాష్ట్రంలో పాలన పడకేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. బుధవారం హైదరాబాద్‌లో ని తెలంగాణ భవన్‌లో జరిగిన మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వ అనుసరిస్తున్న విధానాల వల్ల రాష్ట్రంలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరని అవేదన వ్యక్తం చేశారు. రైతులు పండించిన ధాన్యం, పత్తి కొనుగోలు చేసే పరిస్థితే లేదని చెప్పారు. అన్నదాతలకు బోనస్, పెట్టుబడి సాయం, విత్తనాలు, ఎరువులు కూడా అందట్లేదని అన్నారు.

మిగతా 2లో.

## త్వరలోనే భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం

**ఒప్పందంపై డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన**

నెలల తరబడి చర్చలకు తెరపడనున్న వైనం

ప్రధాని మోదీపై ప్రశంసల వర్షం కురిపించిన ట్రంప్



2లో.

## అవసరమైతే తప్ప బయటకు రావద్దు



**వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయొద్దు**

**పంటల విషయంలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి**

**అధజాకరులతో సమీక్షించిన పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క**




## 8వ వేతన సవరణ గొప్ప నిర్ణయం

**కేబినేట్ నిర్ణయంపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి హర్షం**

హైదరాబాద్,**అక్టోబర్ 29 ప్రజావినికిడి,** కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతన సవరణ దిశగా కేంద్ర కేబినెట్ తీసుకున్న కీలక నిర్ణయంపై కేంద్రమంత్రి జీ. కిషన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. 8వ వేతన సవరణ సంఘం విధివిధానాలను ఆమోదించినందుకు కేంద్ర కేబినెట్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ ఆయన స్పందించారు. కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్' అనే ప్రధానమంత్రి నరేంద్రమోదీ నినాదం ఆధారంగా దేశంలోని ప్రతివర్గం సమగ్రాభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కృషికి సరైన గుర్తింపు ఇవ్వడమే కాకుండా, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో

మిగతా 2లో.

## వర్ష బీభత్సం

### తెలంగాణలో ఎనిమిది జిల్లాల్లో రెడ్ అలర్ట్



**జనజీవనం అస్తవ్యస్తం**

**పత్తి, వరి పంటలకు తీవ్ర నష్టం**

**బోరుమంటున్న అన్నదాతలు**

**రాష్ట్రాన్ని వణికించిన 'మొంథా' తుపాన్**

**తెగిన చెరువులు, జలమయమైన రోడ్లు**

**నిలిచిన రైళ్లు-ప్రయాణికుల గగ్గోలు**

**నీట మునిగిన వరంగల్ రైల్వే స్టేషన్**

**పలు జిల్లాల్లో రెడ్ అలర్ట్, నేడు స్కూళ్లకు సెలవు**

హైదరాబాద్,**అక్టోబర్ 29 ప్రజావినికిడి,**
మొంథా తుపాన్ తెలుగు రాష్ట్రాలను వణికించింది. జనజీవనాన్ని స్తంభింపచేసింది. భారీ వర్షాలతో వాగులు వంకలు పొంగిపొర్లాయి. పంటలు నీట మునిగాయి. పత్తిరైతులు బోరుమన్నారు. వరి పంట నీటమునిగి నేలకొరిగింది. కాంటా కోసం కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన ధాన్యం నీటిపాలైంది. రైతులు నీటిలో కొట్టుకుపోతున్న ధాన్యాన్ని కాపాడుకొనేందుకు శాయశక్తులా ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. టార్పాలిన్ల కొరత స్పష్టంగా కనిపించింది.

మిగతా 2లో.

## మొంథా ను బలహీనపరిచిన 'విండ్ షీర్'..

### ఊపిరి పీల్చుకున్న కోస్తా

**నరసాపురం వద్ద తీరం దాటిన మొంథా తుపాను**

**'విండ్ షీర్' కారణంగా తుపాను శక్తి కోల్పోయిందని వెల్లడి**

**అంచనాల కన్నా తక్కువ ప్రభావంతో ముగిసిన గండం**

**ఊపిరి పీల్చుకున్న తీర ప్రాంత ప్రజలు, అధికారులు**

**తుపాను కారణంగా నిలిచిపోయిన వాయు, రైలు రవాణా**

అమరావతి,**అక్టోబర్ 29 ప్రజావినికిడి,**
మూడు రోజులుగా తీర ప్రాంత ప్రజలను తీవ్ర భయాందోళనలకు గురిచేసిన మొంథా తుపాను, చివరికి ప్రశాంతంగా తీరం దాటింది. నరసాపురం సమీపంలో అర్ధరాత్రి గం. 1:00 సమయంలో తీరాన్ని తాకినప్పటికీ, అంచనా వేసిన స్థాయిలో విధ్వంసం జరగకపోవడంతో ప్రజలు, అధికార యంత్రాంగం ఊపిరి పీల్చుకున్నారు.

మిగతా 2లో.



## అజహరుద్దీన్‌కు మంత్రి పదవి

**ఏఐసీసీ గ్రీన్ సిగల్**

**ఇప్పటికే ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటన**

**రాజ్‌భవన్‌లో శుక్రవారం ప్రమాణ స్వీకారం?**



2లో.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# రఫేల్ యుద్ధ విమానంలో రాష్ట్రపతి విహారం

(మొదటి పేజీ తరువాయి)

ప్రాధాన్యత సంతరించుకుంది. భారత వాయుసేన కు చెందిన యుద్ధ విమానంలో ఆమె ప్రయాణించడం ఇది రెండోసారి.ఈ సార్టీకి ముందు రాష్ట్రపతి ముర్ము గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఇండియన్ ఎయిర్ ఫోర్స్ పైలట్ యూనిఫాం, హెల్మెట్ ధరించి విమానం ఎక్కేందుకు సిద్ధమయ్యారు. విమానం టేకాఫ్ అయ్యే ముందు ఆమె అభివాదం చేశారు. ఈ కార్యక్రమంలో ఎయిర్ చీఫ్ మార్షల్ ఏ.పి. సింగ్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. త్రివిధ దళాల సర్వ సైన్యాధ్యక్షురాలిగా ఉన్న ద్రౌపది ముర్ము, గతంలో 2023 ఏప్రిల్ 8న అసోంలోని తేజ్‌పూర్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్‌లో సుఖోయ్-30 ఎంకేఐ యుద్ధ విమానంలో ప్రయాణించారు. ఈ ఘనత సాధించిన మూడో రాష్ట్రపతిగా, రెండో మహిళా రాష్ట్రపతిగా ఆమె నిలిచారు. ఇంతకుముందు మాజీ రాష్ట్రపతులు ఏపీజే అబ్దుల్ కలాం (2006), ప్రతిభా పాటిల్ (2009) కూడా సుఖోయ్-30 విమానాల్లో ప్రయాణించారు.

ఫ్రాన్స్‌కు చెందిన డసో ఏవియేషన్ సంస్థ తయారు చేసిన రఫేల్ యుద్ధ విమానాలను 2020 సెప్టెంబర్‌లో అంబాలా వైమానిక స్థావరంలో అధికారికంగా వాయుసేనలోకి ప్రవేశపెట్టారు. 2020 జులైలో ఫ్రాన్స్ నుంచి వచ్చిన తొలి ఐదు విమానాలను 17వ స్క్వాడ్రన్ 'గోల్డెన్ యారోస్'లో చేర్చారు. సుమారు 22 ఏళ్ల తర్వాత భారత వాయుసేనలోకి దిగుమతి చేసుకున్న తొలి యుద్ధ విమానం రఫేల్ కావడం విశేషం.

# అజహరుద్దీన్‌కు మంత్రి పదవి

హైదరాబాద్,**అక్టోబర్ 29 ప్రజావినికిడి,**

జూబ్లీహిల్స్ ఉపఎన్నికల నేపథ్యంలో అధికార కాంగ్రెస్ పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర మంత్రివర్గంలో మైనార్టీలకు ప్రాతినిధ్యం కల్పించాలనే నిర్ణయానికి ఏఐసీసీ గ్రీన్ సిగల్ ఇచ్చింది. హైదరాబాద్‌కు చెందిన కాంగ్రెస్ నేత, ప్రముఖ క్రికెటర్ అజహరుద్దీన్‌ను మంత్రివర్గంలోకి తీసుకుంటున్నట్టు వెల్లడించింది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఆయన్ను ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపిక చేసిన సంగతి తెలిసిందే. గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీలుగా అజాహరుద్దీన్, తెలంగాణ జనసమితి అధ్యక్షులు కోదండరామ్‌ను కాంగ్రెస్ పార్టీ ఎంపిక చేసింది. అయితే, వీరిద్దరి నియామకానికి గవర్నర్ ఇంకా ఆమోదం తెలపలేదు. ఎమ్మెల్సీ నియామక ప్రక్రియ పూర్తికాకపోయినప్పటికీ అజాహరుద్దీన్ మంత్రిగా ప్రమాణం చేసేందుకు ఏఐసీసీ ఆమోదం తెలిపినట్టు సమాచారం.ఆ నివేదిక క్లియర్ అయినా, కాకపోయి నా ఆయన మంత్రి పదవి చేపట్టవచ్చు. కాకపోతే ఆరు నెలల్లో ఎమ్మెల్సీగానో, ఎమ్మెల్యేగానో ఎన్నికై ఉండాలి. లేకపోతే ఆయన మంత్రి పదవి కోల్పోతారు. ఈ పరిస్థితులు ఎలా ఉన్నా అజహరు ద్దీన్‌కు మంత్రి పదవి ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. దీంతో ఆయన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాసానికి వెళ్లి కృతజ్ఞతలు తెలిపారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో భారీగా ఉన్న మైనార్టీల ఓట్లు గంపగుత్తగా రాబట్టేందుకు వీలుగా అజహరుద్దీన్‌కు మంత్రి పదవి కట్టబెట్టాలనేది హస్తం పార్టీ వ్యూహంగా కనిపిస్తున్నది. మంత్రి వర్గ విస్తరణపై కొన్ని రోజులుగా ఏఐసీసీ కసరత్తు చేసింది. ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన అజాహరుద్దీన్‌కు మాత్రమే ప్రస్తుతం మంత్రి పదవి ఇవ్వాలని నిర్ణయించినట్టుగా తెలిసింది. మరో రెండు మంత్రిపదవులు ఎప్పుడు భర్తీ చేస్తారనే విషయంలో స్పష్టత లేదు. అజహరుద్దీన్ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు.అయినా తాజాగా జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆయన సిద్ధపడ్డారు. అయితే, ఆయనకు కాంగ్రెస్ అధిష్టానం ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టాలని నిర్ణయించింది. ప్రస్తుత రాష్ట్ర మంత్రివర్గంలో 15 మంది ఉండగా.. మరో ముగ్గరికి మంత్రి పదవులు ఇచ్చేందుకు అవకాశముంది. అందులో మొదటిసారి ముఖ్యమంత్రితోపాటు 12 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. ఇటీవల జరిగిన మంత్రివర్గ విస్తరణలో ముగ్గురు మంత్రులుగా ప్రమాణం చేశారు. ప్రస్తుతం మరో ముగ్గరికి మంత్రి పదవులు ఇచ్చేందుకు అవకాశం ఉండటంతో ఆ పార్టీ అధిష్టానం ముస్లిం మైనార్టీకి అవకాశం కల్పించింది. ఒక వేళ గవర్నర్ కోటాలో అజాహరుద్దీన్‌కు అవకాశం దక్కకపోతే త్వరలో ఖాళీ కానున్న ఎమ్మెల్సీ స్థానంలో ఒకటి ఆయనకు కేటాయిస్తున్నారని తెలిసింది. ఇంకా మిగిలి ఉన్న రెండు మంత్రి పదవులు ఏయే సామాజిక వర్గానికి ఇవ్వాలనే దానిపై కసరత్తు కొనసాగుతున్నట్టు తెలుస్తుంది.

# త్వరలోనే భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం

## ఒప్పందంపై డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన

భారత్, అమెరికా మధ్య చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న వాణిజ్య ఒప్పందంపై త్వరలోనే సంతకాలు జరగనున్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం స్పష్టం చేశారు. తన ఆసియా పర్యటనలో చివరిగా దక్షిణ కొరియాలో ఉన్న ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ట్రంప్ తాజా ప్రకటనతో ప్రపంచంలోని రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల మధ్య ఒప్పందం ఖరారవడం ఇక లాంఛనమేనని తెలుస్తోంది.కొన్ని నెలలుగా ఈ ఒప్పందంపై చర్చలు కొనసాగుతున్నాయి. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో భారత్ రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడం, ఇరు దేశాల మధ్య టారిఫ్‌లకు సంబంధించిన వివాదాల కారణంగా ఈ చర్చలు ముందుకు సాగలేదు. ఈ నేపథ్యంలో ట్రంప్ మాట్లాడుతూ.. "నేను భారత్‌తో వాణిజ్య ఒప్పందం చేసుకుంటున్నాను. ప్రధాని నరేంద్ర మోదీ అంటే నాకు ఎంతో గౌరవం, ప్రేమ ఉన్నాయి. మా మధ్య గొప్ప సంబంధం ఉంది" అని పేర్కొన్నారు.భారత్ రష్యా నుంచి చమురు కొనుగోళ్లను తగ్గించుకోవడానికి అంగీకరించడంతో, భారత వస్తువులపై విధిస్తున్న 50 శాతం టారిఫ్‌ను 16 శాతానికి తగ్గించడానికి అమెరికా ఒప్పుకున్నట్లు గతవారం వార్తలు వచ్చాయి. ట్రంప్, మోదీ మధ్య జరిగిన ఫోన్ సంభాషణ తర్వాత ఈ పురోగతి సాధ్యమైనట్లు సమాచారం. ఈ ఒప్పందంలో భాగంగా జన్యుమార్పిడి చేయని అమెరికన్ మొక్కజొన్న, సోయామీల్ దిగుమతులను పెంచేందుకు భారత్ అంగీకరించే అవకాశం ఉంది.

# 8వ వేతన సవరణ గొప్ప నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

ఈ నిర్ణయం కీలక మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. వేతన సవరణతో ఉద్యోగుల్లో ఉత్సాహం పెరగడంతో పాటు, కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో ఉత్పాదకత పెరిగి ప్రజా సేవల నాణ్యత మరింత మెరుగవుతుందన్నారు. ఉద్యోగుల ఆర్థిక స్థితి మెరుగుపడటం ద్వారా దేశీయ వినియోగం పెరిగి, ఆర్థిక వృద్ధికి కూడా ఊతమిస్తుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో ప్రభుత్వం ప్రజల సంక్షేమం, ఉద్యోగుల ప్రయోజనాల కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తోందని కిషన్ రెడ్డి తెలిపారు. ఆయన పేర్కొంటూ మోదీ గారు నాయకత్వం వహించిన తర్వాత 2016లో 7వ వేతన సవరణ కమిషన్ ద్వారా ఉద్యోగులకు అనుకూలమైన సంస్కరణలు తీసుకువచ్చారు. 2006లో జరిగిన 6వ పీఆర్సీలో కనీస వేతనం రూ.7 వేలుగా ఉండగా, 7వ పీఆర్సీలో దాన్ని రెండున్నర రెట్లు పెంచి రూ.18 వేలుగా నిర్ణయించారు. అంతేకాకుండా, కనీసం 3 శాతం ఇంక్రిమెంట్ తప్పనిసరిగా ఇవ్వాలనే నిర్ణయం కూడా మోదీ ప్రభుత్వంలోనే తీసుకున్నారని గుర్తుచేశారు. ఇప్పుడు 8వ పీఆర్సీ ద్వారా కేంద్ర ప్రభుత్వం మరిన్ని మార్పులు తీసుకువచ్చిందని, ఈ నిర్ణయం ద్వారా 50 లక్షలకు పైగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, 65 లక్షలకు పైగా పెన్షనర్లు లబ్ధి పొందనున్నారని కిషన్ రెడ్డి తెలిపారు. ఈ నిర్ణయం దేశవ్యాప్తంగా ఉద్యోగుల సంక్షేమానికి, ఆర్థికాభివృద్ధికి ద్విగుణీకృత ఉత్సాహాన్ని నింపుతుందన్నారు.

# రాష్ట్రంలో పాలన పడకేసింది

(మొదటి పేజీ తరువాయి)

ఎరువుల కోసం క్యూలో నిలబడి రైతులు చనిపోయే దుస్థితి రాష్ట్రంలో నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. రూ.73వేల కోట్లు రైతుబంధు రూపంలో రైతుల ఖాతాలో వేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదని గుర్తు చేశారు.రెండు లక్షల ఉద్యోగాలు, యువతులకు స్కూటీ, మహిళలకు నెలకు రూ.2500, తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ మాట తప్పిందంటూ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫ్రీ బస్ పేరు చెప్పి.. ఆ డబ్బులు పురుషుల నుంచి లాక్కుంటున్నారని ఎద్దేవా చేశారు. పదే పదే ఇందిరమ్మ రాజ్యం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్.. ఒక్క ఇల్లు కూడా కట్టకపోగా.. వేలాది ఇండ్లను నేలమట్టం చేస్తున్నదని మండిపడ్డారు. పెద్దల ఇండ్ల జోలికి వెళ్లని హైడ్రా.. పేదల ఇండ్లు కనిపిస్తే కూల్చేస్తోందని విమర్శించారు. 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామంటూ బీసీలను కాంగ్రెస్ సర్కార్ మోసం చేస్తోందని విమర్శించారు. పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ చేస్తేనే జరుగుతుందని తాము ముందే చెప్పినా, ఈ ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని మండిపడ్డారు. కనీసం తమ పదవి కాలంలోనైనా బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని హితవు పలికారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్‌ను గెలిపించి కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.

# మొంథా ను బలహీనపరిచిన 'విండ్ షీర్'..

(మొదటి పేజీ తరువాయి)

పెను ప్రమాదం తప్పిందని భావిస్తున్నా, తుపాను కారణంగా వాయు, రైలు రవాణా సేవలు స్తంభించాయి.

**ఎలా బలహీనపడింది?**

వాస్తవానికి సముద్రంలో తీవ్ర తుపానుగా ఉన్నప్పుడు ఇది 2023లో వచ్చిన మిచాంగ్ తుపానును తలపించింది. తీరం దాటే సమయంలో గంటకు 110 కి.మీ. వేగంతో గాలులు వీస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. అయితే, తీరానికి 70-100 కిలోమీటర్ల దూరంలో ఉన్నప్పుడు 'విండ్ షీర్' (గాలుల కోత) ప్రభావానికి గురైంది. ఇది తుపాను కన్ను (సైక్లోన్ ఐ) భాగాన్ని దెబ్బతీయడంతో, గాలులు చెల్లాచెదురై తుపాను తన శక్తిని కోల్పోయింది. దీంతో తీరం దాటే సమయానికి గంటకు 70-80 కి.మీ. వేగంతో గాలులు వీచి, మోస్తరు వర్షాలకే పరిమితమైంది.

**తీరం చేరకముందు కోనసీమలో అలజడి**

తీరం దాటకముందు మొంథా తన ప్రభావాన్ని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాపై చూపించింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు బలమైన ఈదురు గాలులకు అనేక కొబ్బరి చెట్లు, భారీ వృక్షాలు నేలకూలాయి. విద్యుత్ స్తంభాలు విరిగిపడటంతో పలు మండలాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. సముద్రపు అలలు మూడు మీటర్ల ఎత్తున ఎగసిపడి, దాదాపు 300 మీటర్ల వరకు ముందుకు చొచ్చుకురావడంతో తీర ప్రాంతం కోతకు గురైంది. అయితే, రాత్రి 8 గంటల తర్వాత వాతావరణం అనూహ్యంగా మారిపోయింది. ప్రచండ గాలులు నిలిచిపోయి, భారీ వర్షం తగ్గుముఖం పట్టింది. మొత్తంమీద, భారీ విధ్వంసం సృష్టిస్తుందని భావించిన మొంథా తుపాను, స్వల్ప ప్రభావంతో గట్టెక్కింది.

# అవసరమైతే తప్ప బయటకు రావద్దు

**వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయొద్దు**

**పంటల విషయంలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి**

**అధికారులతో సమీక్షించిన పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క**



హైదరాబాద్,**అక్టోబర్ 29 ప్రజావినికిడి,**

భారీ వర్షాల నేపథ్యంలో అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావొద్దని పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క సూచించారు. తుపాను ప్రభావంపై మహబూబాబాద్, ములుగు, అధికారులతో మంత్రి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. పరిస్థితులు సమీక్షిస్తూ అత్యవసర చర్యలకు అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవద్దని సూచించారు. పలు రైళ్లు నిలిచిపోయినందున ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. తుపాను ప్రభావం తగ్గే వరకు ప్రజలు.. ప్రభుత్వ సూచనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. మొంథా తుఫాను నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీతక్క దిశానిర్దేశం చేశారు. తుఫాను పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, అత్యావసర చర్యలకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.

మొంథా తుఫాన్ ప్రభావం తీవ్రంగా ఉన్న మహబూబాబాద్, ములుగు జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులతో మంత్రి సీతక్క మాట్లాడారు. తుఫాను కారణంగా అధికారులు చేపట్టిన చర్యలపై మంత్రి సీతక్క తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులకి కీలక ఆదేశాలు జారీ చేశారు. చలిగాలులు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉంటూ, స్వీయ నియంత్రణ పాటించాలని సూచించారు. రైతులు పంటల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మార్గనిర్దేశర చేశారు. పశువుల కాపరులు తమ పశువులని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవద్దని సూచించారు. ప్రజలు వాగులు, చెరువులు దాటే ప్రయత్నం చేయొద్దని, నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్న ప్రాంతాలకు దూరంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. పలు చోట్ల రైళ్లు నిలిచిపోయినట్లు సమాచారం అందుతున్న క్రమంలో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రయాణికులకు ఆహారం, తాగునీరు వంటి అవసరాలు వెంటనే అందించాలని ఆదేశించారు. తుఫాను ప్రభావం తగ్గే వరకు ప్రజలు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను పాటించాలని, అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావొద్దని మంత్రి సీతక్క సూచించారు.

# తెలంగాణలో ఎనిమిది జిల్లాల్లో రెడ్ అలర్ట్

(మొదటి పేజీ తరువాయి)

అన్నదాత ఆక్రందనలు గుండెల్ని పిండేశాయి. పలుచోట్ల భారీ వర్షాలతో రైల్వే ట్రాక్‌ల మీదినుంచి వరద నీళ్లు ప్రవహించడంతో పలు రైళ్లు రద్దయ్యాయి. మరికొన్ని ఆలస్యంగా నడిచాయి. వరంగల్ రైల్వే స్టేషన్ నీట మునిగింది. కొన్ని చోట్ల రహదారులు కొట్టుకుపోయాయి. వాతావరణ శాఖ తెలంగాణలో ఎనిమిది జిల్లాల్లో రెడ్ అలర్ట్ ప్రకటించింది. ఆ అంచనాలను మించి రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిశాయి.

రాజధాని హైదరాబాద్‌లో రోడ్లు చెరువుల్ని తలపించాయి. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. వందల వాహనాలు ట్రాఫిక్ పద్మవ్యూహంలో చిక్కుకున్నాయి. రాయదుర్గంలో అరకిలోమీటరు దూరం దాటడానికి నాలుగు గంటలకు పైగా సమయం పట్టిందంటే ట్రాఫిక్ తీవ్రత తెలుస్తోంది. ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్లగొండ, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లో భారీ వర్షపాతం నమోదైంది. వరుణిడి దెబ్బకు ప్రభుత్వం పలు జిల్లాల్లో విద్యాసంస్థలకు గురువారం సెలవు ప్రకటించింది. పాలేరు రిజర్వాయర్ అన్ని గేట్లూ ఎత్తేశారు. నిమ్మవాగు వంతెనపై వరదలో డీసీఎం కొట్టుకుపోయింది. డ్రైవర్ గల్లంతయ్యాడు. నల్లగొండ జిల్లా దేవరకొండ మండలం కొమ్మేపల్లిలో గిరిజన బాలుర గురుకుల పాఠశాల జలదిగ్బంధంలో చిక్కుకుంది. హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్ గేట్లు ఎత్తడంతో మూసీకి వరద పోటెత్తింది. మొంథా తుఫాను తీరం దాటింది. వెళ్తూ వెళ్తూ రాష్ట్రంలో భీభత్సాన్ని సృష్టించింది. భారీ వర్షాలతో ప్రజలు అనేక అవస్థలు పడ్డారు. రైతులు పంటలు నష్టపోయి బోరుమంటున్నారు. రోడ్లు కొట్టుకుపోయి ప్రజా రవాణాకు ఆటంకం ఏర్పడింది. హైదరాబాద్ వాతావరణ కేంద్రం రాష్ట్రంలో 8 జిల్లాల్లో రెడ్ అలెర్ట్ ప్రకటించింది. కానీ రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురిశాయి.

ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా బుధవారం తెల్లవారుజాము నుంచి మధ్యాహ్నం వరకూ ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. ఖమ్మం నగరంలోని రాపర్తినగర్ ప్రాంతంలో వర్షపు నీరు రోడ్డుపై చేరింది. రఘునాథపాలెం మండలం పాపటపల్లి నుండి వీఆర్ బంజార మార్గంలోని బుగ్గవాగు వరద నీరు ప్రవహిస్తుండటంలో వాహనాల రాకపోకలు నిలిపివేశారు. చింతకాని మండలం నాగులవంచ %-% పాతర్లపాడు మార్గంలో వరద నీరు చేరడంతో రాకపోకలు నిలిపివేశారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో విద్యాసంస్థలకు గురువారం సెలవు ప్రకటించారు. కూసుమంచి మండలం పాలేరు రిజర్వాయర్ అన్ని గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. వైరా రిజర్వాయర్ పూర్తి స్థాయి నీటి మట్టం 18.3 అడుగులు కాగా.. 19.5 అడుగులకు చేరింది. ఖమ్మం వద్ద మున్నేరు వాగు 22 అడుగులకు చేరింది. ఏన్కూరు నుంచి పల్లిపాడు వైపు వెళ్లేందుకు ఓ డీసీఎం వ్యాన్ వంతెనపై వస్తుండగా వరద ఉధృతికి వాగులోకి కొట్టుకుపోయింది. డ్రైవర్ గల్లంతయ్యాడు. డ్రైవర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. మోతే నగర్, బొక్కల గడ్డ, ప్రాంతాల్లోని వరద బాధితులను పునరావాస కేంద్రాలకు ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య సురక్షితంగా తరలించారు.

**వరంగల్, హన్మకొండ, జనగామకు రెడ్ అలర్ట్**

'మొంథా' తుపాను ఉమ్మడి వరంగల్ జిల్లాపై తీవ్ర ప్రభావం చూపింది. రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వాతావరణ శాఖ మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో రెడ్ అలెర్ట్ ప్రకటించింది. జనగామ, భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. మహబూబాబాద్ జిల్లాలో డోర్నకల్ జంక్షన్‌లో పట్టాలపైకి వరద నీరు చేరడంతో గోల్కొండ ఎక్స్‌ప్రెస్‌ను ఉదయం నిలిపివేశారు. మమబూబాబాద్ రైల్వే స్టేషన్‌లో కృష్ణా ఎక్స్‌ప్రెస్, తాడ్లపూసపల్లిలో కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లు నిలిచిపోయాయి.

# పెనువిపత్తును మిగిల్చిన మొంథా

(మొదటి పేజీ తరువాయి)

ఆస్తి నష్టం కూడా చాలా వరకు తగ్గేలా చర్యలు తీసుకున్నాం. పలు జిల్లాల్లో వరి, ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి. నెల్లూరు, ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో భారీ వర్షం నమోదైంది. ఆస్తి నష్టంపై నివేదిక వచ్చాక చర్యలు తీసుకుంటాం. కౌలు రైతులకు పరిహారం అందిస్తాం. మత్స్యకారులు, చేనేత కార్మికులకు అదనంగా 50 కిలోల చొప్పున బియ్యం ఇస్తున్నాం అని సీఎం తెలిపారు. మొంథా తుఫాను ప్రభావం వల్ల ఏపీలో పలు జిల్లాల్లో పంటలు దెబ్బతిన్నాయి. తుఫాను కారణంగా చేతికి అందివచ్చిన పంట పాడైపోయిందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో మొంథా తుఫాను వల్ల జరిగిన ప్రాథమిక నష్టాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో అధికారులు రంగంలోకి దిగారు. ఈ సందర్భంగా మొంథా తుఫాను కారణంగా నష్టపోయిన రైతులని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ క్రమంలోనే రెండు రోజుల్లో అధికారులు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. సీఎం ఆదేశాలతో శరవేగంగా అధికారులు పంట నష్టంపై వివరాలు తెలుసుకుంటున్నారు. అయితే, ప్రాథమిక అంచనాలు వచ్చాక కేంద్ర

ప్రభుత్వానికి నివేదించనుంది ఏపీ ప్రభుత్వం. 249 మండలాలు, 48 మున్సిపాలిటీల్లో 18 లక్షల మందిపై తుఫాను ప్రభావం ఉందని అధికారులు గుర్తించారు. మొంథా తుఫానుతో ఏపీలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారని అధికారులు తెలిపారు. మొంథా తుఫానుతో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో పంట నష్టంపై అధికారులు ప్రాథమిక అంచనా వేస్తున్నారు. జిల్లాలో పంటలు భారీగా దెబ్బతిన్నాయని చెప్పుకొచ్చారు. 10 వేల హెక్టార్లలో వరిపంట దెబ్బతిన్నట్లు అంచనా వేశారు. 5 వేల హెక్టార్లలో ఉద్యానవన పంటలకు నష్టం కలిగినట్లు అధికారులు గుర్తించారు. అలాగే, రెండు వేల ఎకరాల్లో రొయ్యల చెరువులు నీట మునిగాయని అధికారులు తెలిపారు.



తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు బాధితుల కోసం ప్రోటోకాల్‌ను పక్కనపెట్టారు. సీఎం కాన్వాయ్ వెహికల్‌లో కాకుండా ఇన్నోవా కారులోనే బాధితుల వద్దకు వెళ్లారు. సాధారణ వాహనంలోనే బాధితుల దగ్గరకు వెళ్లారు. అల్లవరం మండలంలోని ఓడరేవుల సమీపంలో ఉన్న పునరావాస శిబిరాన్ని ముఖ్యమంత్రి సందర్శించారు. పునరావాస బాధితులకు 25 కేజీల బియ్యంతో పాటు నిత్యావసర సరుకులు అందజేశారు. దాదాపు అరగంట సేపు పునరావాస శిబిరంలోనే గడిపారు. పునరావాస శిబిరంలో వసతుల కల్పనపై బాధితులను అడిగి తెలుసుకున్నారు. అరగట్ల పాలెం, బెండమూరు లంక గ్రామాల్లో నీట మునిగిన పొలాలను సీఎం చంద్రబాబు పరిశీలించారు. రైతులను కలిసి మాట్లాడి పంట నష్టం వివరాలను తెలుసుకున్నారు. డ్రైనేజీ, గుర్రపు డెక్క సమస్య ఉందని, వాటిని క్లియర్ చేయాలని రైతులు ముఖ్యమంత్రిని కోరారు. రైతులు చెప్పిన విధంగా డ్రైన్లను క్లియర్ చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
గురువారం 30 అక్టోబర్ 2025

# అమరులైన పోలీసుల సేవలను గుర్తు చేసుకోవాలి..

## నిమిషానికి రెండు డయాల్ 100 ఫోన్ కాల్స్ అటెండ్.. -సుధీర్ బాబు ఐపిఎస్,రాచకొండ పోలీస్ కమిషనర్..



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**
ప్రజల కోసం విధులు నిర్వహించే పోలీసులకు ప్రజలు సహకారం అందించాలని, మెరుగైన సమాజం కోసం ప్రజలు కూడా యూనిఫామ్ లేని పోలీసులేనని రాచకొండ సిపి సుధీర్ బాబు ఐపిఎస్ అన్నారు.బుధవారం రోజు సరూర్ నగర్ స్టేడియంలో రాచకొండ సిపి సుధీర్ బాబు ఐపిఎస్ ఆధ్వర్యంలో పోలీసు అమర వీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా 2000 మందితో (విద్యార్థులు,కాలనీ వాసులు,తదితరులు) ప్రోగ్రాం నిర్వహించారు. దానికి సుద్దాల అశోక్ తేజ,సుధీర్ సంద్ర డా, కవిత ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థుల్లో, ప్రజల్లో చైతన్యం నింపారు.అనంతరం సిపి మాట్లాడుతూ, సమాజంలో ప్రజలకు సేవలందించి అమరులైన పోలీసుల సేవలను గుర్తు చేసుకునేందుకు పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు నిర్వహిస్తున్నామని ఆయన గుర్తు చేశారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో రాచకొండ పోలుసులు అందిస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు.రాచకొండ కమిషనరేట్ లో ప్రతి ఒక్క నిమిషానికి రెండు డయాల్ 100 ఫోన్ కాల్స్ అటెంప్ట్ చేస్తున్నామని, పోలీసులు అన్ని రకాల సేవలను ఏక కాలంలో పనిచేసి ప్రజలకు ఆరు విభాగాలుగా ఏర్పడి విజుబుల్ పోలిసింగ్ లో భాగంగా సేవలు అందిస్తు,ప్రజలకు ప్రత్యేక భద్రత కల్పిస్తున్నట్లు ఆయన గుర్తు చేశారు.

రాచకొండ కమిషనరేట్ పరిధిలోని పిల్లలకు దూరంగా ఉండే సీనియర్ సిటిజెన్స్ కి వారి ఇంటింటికి వెళ్లి సహాయసహకారం అందిస్తున్నామని అన్నారు.

ఆపరేషన్ స్మైలీతో ప్రజలకు దగ్గర కావడం..ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే మా లక్ష్యమని,దేశంలో రాచకొండ కమిషనరేట్ పరిధిలో అత్యధికంగా బాల కార్మికులను గుర్తించి వారికి బంగారు భవిష్యత్తు అందించామని గుర్తు చేశారు.

ప్రజల కోసం విధులు నిర్వహించే పోలీసులకు ప్రజలు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. మెరుగైన సమాజం కోసం ప్రజలు కూడా యూనిఫామ్ లేని పోలీసులేనన్నారు.

ప్రజలకు సేవలంధించే క్రమంలో పోలీసులు ప్రాణాలు కోల్పోతున్న సంగతి అందరికీ తెలిసిందేనని దేశంలో ఎన్.బి.డబ్ల్యు శ్రీ కమిషనరేట్ గా రాచకొండ కమిషనరేట్ నిలిచింది రాచకొండ సిపి సుధీర్ బాబు గుర్తు చేశారు.

ప్రజలకు సేవలంధించే పోలీసుల సేవలను ప్రజలు గుర్తించాలి, ప్రజలకు అందించే సేవలను తెలియజేసేందుకు ప్రత్యేకంగా స్టాల్స్ ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నామని, ప్రజలకు ఫ్రెండ్లీ పోలిసింగ్ తో పాటు చట్ట వ్యతిరేకమైన చర్యలు చేసే వాళ్ళను శిక్షించడంలో రాచకొండ పోలీసులు ఎప్పుడైనా ముందుంటుందని గుర్తు చేశారు.

అనంతరం సుద్దాల అశోక్ తేజ్ మాట్లాడుతూ, పోలీసులతో గానీ,ప్రతి ఒక్కరితో మనం కృతజ్ఞత కలిగి ఉండాలని సూచించారు.

ఫ్రెండ్లీ పోలిసింగ్ ఉన్నట్లు మనం కూడా ఫ్రెండ్లీ సిటిజెన్ లాగా ఉండాలని,దేశం కోసం,మనం ఎంత ప్రశాంతంగా ఉంటున్నామో దానికి కారణం పోలీసులేనని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. అనంతరం కొన్ని పాటల రూపంలో ప్రజలు ఎలా ఉండాలో తెలిపారు.

సుధీర్ సంద్ర మాట్లాడుతూ,సోషల్ మీడియాకు విద్యార్థులు ఎంత దూరం ఉండాలో, సమాజంలో ఎలా మెదలాలో సూచించారు. పోలీసులు పడుతున్న కష్టాలని కళ్ళకి కట్టినట్లు చూపించి పోలీసుల పట్ల మర్యాదగా వ్యవహరించాలని, డ్రగ్స్,గంజాయి, ర్యాగింగ్ తదితర వాటిపట్ల అవగాహన కల్పించారు.

అనంతరం ఏర్పాటు చేసిన స్టాల్స్ ను చూసి






వివరించారు.

ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డిసిపి పద్మజా ఐపీఎస్, ఎల్బీనగర్ డీసీపీ అనురాధ ఐపిఎస్, యాదాద్రి భువనగిరి డీసీపీ ఆకాంక్ష్ యాదవ్ ఐపిఎస్,డీసీపీ క్రైమ్స్ అరవింద్ బాబు,డీసీపీ అడ్మిన్ ఇందిరా,డీసీపీ విమెన్ సేఫ్టీ ఉషా రాణి,డీసీపీ మహేశ్వరం సునీత రెడ్డి,ఎస్బి డీసీపీ జి నరసింహ రెడ్డి,డీసీపీ ఎస్ఓటి రమణ రెడ్డి, డీసీపీ ట్రాఫిక్ -1 శ్రీనివాస్,డీసీపీ ట్రాఫిక్ 2 శ్రీనివాసులు,సైబర్ క్రైమ్స్ డీసీపీ నాగలక్ష్మి,రోడ్ సేఫ్టీ డీసీపీ మనోహర్,డీసీపీ హెడ్ క్వార్టర్ శ్యామ్ సుందర్,అడిషనల్ డీసీపీలు,ఏసిపిలు తదితరులు పాల్గొన్నారు.





## హైమద్ నగర్ లో పర్యటించిన కార్పొరేటర్ విజయ్



**ప్రజావినికిడి,(అంబర్ పేట్):**
అంబర్ పెట్ డివిజన్ లోని హైమద్ నగర్ లో కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ పర్యటించారు. హైమద్ నగర్ లో గత కొన్ని రోజులుగా లో ప్రెషర్ తో మంచినీరు సరఫరా అవుతుందని స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్పొరేటర్ దృష్టికి తేగా వెంటనే స్పందించిన కార్పొరేటర్ సంబంధిత మంచినీటి లైన్మెన్ తో హైమద్ నగర్ లో పర్యటించి మంచినీటి లో ప్రెషర్ సమస్యని స్థానిక బస్తీ ప్రజలను అడిగి తెలుసుకుని, సంబంధిత అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించాలని లేనియెడల వాటర్ వర్క్ డీజీఎం ఆఫీస్ ని స్థానిక బస్తీ ప్రజలతో కలిసి ముట్టడిస్తామని హెచ్చరించారు. మంచినీటి పైప్లైన్ మార్చడంతో పాటు నీటి సరఫరా సమయాలను కూడా మార్పు చేయాలని ఆయన అధికారులను కోరారు.ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ మోసిన్, మహమ్మద్ అజార్, హైమద్ నగర్ సొసైటీ నాయకులు,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో కాంగ్రెస్ గెలుపు అభివృద్ధికి మలుపు

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ - జూబ్లీహిల్స్ లో భారీ వర్షంలో సైతం ఎన్నికల ప్రచారం..





**ప్రజావినికిడి, (హైదరాబాద్):**కాంగ్రెస్ పార్టీ పలు సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రజల్లో నిలిచింది,కాంగ్రెస్ గెలుపు జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధికి మలుపు.. అంటున్నారు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.. రాజధాని నగరంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు.ఒకవైపు భారీ వర్షాలు తుఫాన్ ను లెక్క చేయకుండా ప్రచారంలో ఎమ్మెల్యే శంకర్ ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ,ప్రజా సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రజలలో కాంగ్రెస్ తనదైన ముద్ర వేసిందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.ఆటో డ్రైవర్లను కలిసి వారి సమస్యలను విన్నారు. పండ్ల అమ్మకం దారులను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఇలా అన్ని వర్గాలను కలుస్తూ,వారి సమస్యలను వింటూ ప్రచారంలో తనదైన ముద్ర వేశారు.ఆయన ప్రచారానికి ప్రజల నుంచి భారీ స్పందన లభించడం విశేషం.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో భాగంగా బూత్ నెంబర్ 246లో ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ,ప్రజల నుంచి కాంగ్రెస్ కు భారీ స్పందన ఉందని,కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని స్పష్టం చేశారు. అనంతరం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ విజయానికి అంకితభావంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## చెరుకు రైతుల సమస్యలు పరిష్కరించని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు..




**ప్రజావినికిడి, (ముషిరాబాద్):** చెరుకు రైతుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని చెరుకు రైతుల సంఘం అఖిలభారత అధ్యక్షులుడి.రవీంద్రన్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్ లు అన్నారు.సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ సీజన్, సీజన్ కు చెరుకు సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గిపోతుంది.కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల మూలంగా చెరుకు సాగు రైతులకు గిట్టుబాటు కాకపోవటం,వర్షాభావ పరిస్థితులు,కోతుల సమస్యతో సాగు ఖర్చులు పెరిగి,కూలీల కొరత నేపథ్యంలో చెరకు సాగు తగ్గింది. కేంద్ర ప్రభుత్వం ప్రతి చెరుకు క్రషింగ్ సీజన్ కంటే ముందు ప్రకటించే ఎఫ్ఆర్పి లో మార్పులు చేసిన ఫలితం చెరకు సాగు నుంచి రైతులు దూరం అయ్యారు.ప్రపంచం లో చెరకు సాగులో, పంచదార ఉత్పత్తి లో భారతదేశం రెండవ స్థానంలో ఉండి మన దేశ అవసరాలకు విదేశీ దిగుమతులు పై ఆధారపడే పరిస్థితి నెలకొంది.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నిజాం షుగర్ పరిశ్రమలు పునరుద్ధరణ ప్రయాత్నాలు జరిగినా ఆశించిన స్థాయిలో సాగు లేదు.చెరుకు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ,రాష్ట్ర, దేశ అవసరాలకు అనుగుణంగా చెరుకు సాగు ఆశించిన స్థాయిలో ఉండాలంటే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అనుకూలమైన చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ అరిబండి ప్రసాదరావు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు,చెరుకు రైతు సంఘం రాష్ట్ర నాయకులు రచ్చ నర్సింహ్మా రావు, తోటకూర రాజు, ఎనమద్ది రామకృష్ణ నెల్లూరు నాగేశ్వరరావు, లక్ష్మీనారాయణ, ఎనమద్ది లెనిన్ సంగన్న తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్టు సీఆర్ నాయుడు మృతి

### టీడబ్ల్యూజేఎఫ్,జీహెచ్ జే సొసైటీల సంతాపం..

**ప్రజావినికిడి,(హైదరాబాద్):అక్టోబర్ 29**
సీనియర్ జర్నలిస్టు,గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ సభ్యులు చెరుకూరి రంగయ్య నాయుడు బుధవారం ఉదయం హైదరాబాద్ లో మృతి చెందారు.ఆయన వయసు 82 సంవత్సరాలు.ఆయనకు భార్య ఝాన్సీలక్ష్మీ, కూతురు హిమబిందు ఉన్నారు.పత్రికా రంగంలో ఐదు దశాబ్దాల పాటు పనిచేసిన ఆయన అందరికీ సిఆర్ నాయుడుగా సుపరిచితులు.యాభై ఏళ్ల పాటు ఆయన యూఎన్ ఐ, ఈనాడు,ఉదయం, వార్త తదితర ప్రధాన తెలుగు పత్రికల్లో పని చేశారు.ఆ తర్వాత అనేక చిన్న,మధ్య తరహా పత్రికల్లో కూడా పని చేశారు. కొంతకాలంగా ఆయన ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. కొద్దిరోజులు ఆసుపత్రిలో చికిత్స పొందారు.బుధవారం ఉదయం తొమ్మిదిన్నర గంటల సమయంలో హైదరాబాదులోని బీరంగూడలోని పెంపుడు కుమార్తె ఇంట్లో కన్నుమూశారు. కొంత కాలంగా ఆయన వయోభారం వల్ల ఏర్పడిన అనారోగ్యంతో చికిత్స తీసుకుంటున్నారు. పత్రికారంగంలో సిఆర్.నాయుడుగా ప్రసిద్ధులు.

చిత్తూరు జిల్లా పాకాలకు చెందిన సి.ఆర్.నాయుడు బెంగుళూరులో ఆంధ్రప్రభలో కొంతకాలం పనిచేశారు. ఈనాడు స్థాపించినప్పుడు 1975 లో హైదరాబాదులో స్టాఫ్ రిపోర్టర్ గా చేరారు. తరువాత తిరుపతి ఉదయంలో పనిచేశారు.వార్త స్థాపించినప్పుడు తిరుపతి బ్యూరో చీఫ్



గా పనిచేశారు. తరువాత చెన్నైకి బదిలీ చేయడంతో అక్కడ రాజీనామా చేశారు.దాసరి నారాయణ రావు కుటుంబానికి సిఆర్.నాయుడు చాలా సన్నిహితులు.

సిఆర్.నాయుడుకు భార్య ఝాన్సీలక్ష్మి ఉన్నారు.వారికి పిల్లలు లేకపోవడంతో బంధువుల అమ్మాయి హిమబిందును,ఒక అబ్బాయిని పెంచుకున్నారు. పెంచుకున్న అబ్బాయి రైలు నుంచి దిగుతూ ప్రమాదానికి గురై మృతిచెందాడు. అప్పటి నుంచి ఆయన మనో వేదనకు గురై మంచం పట్టారు.సిఆర్.నాయుడు పెంపుడు కుమార్తె హిమబిందు హైదరాబాదులో ఉద్యోగం చేస్తున్నప్పటికీ,తండ్రి ఆరోగ్యం బాగుండకపోవడంతో ఆమె ఉద్యోగం మానేసి తండ్రికి సేవలు చేస్తున్నారు.సిఆర్. నాయుడు ఆరోగ్యం దెబ్బతిని వైద్యానికి కూడా చాలా ఇబ్బంది పడ్డారు.సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి ఆయన్ని ఆస్పత్రిలో చేర్చి దగ్గరుండి వైద్యం చేయించారు. అంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు సిఆర్.నాయుడు బంధువైనప్పటికీ ఆయన్ని ఎలాంటి సాయం కోరలేదు.తన కోసం చంద్రబాబు నాయుడును సాయం కోరవద్దని కూడా చెప్పారు.గురువారం ఉదయం పదిన్నర, మధ్యాహ్నం ఒంటిగంట మధ్య హైదరాబాదులోని బీరంగూడలో సిఆర్.నాయుడు అంత్యక్రియలు నిర్వహించనున్నట్టు ఆయన కుమార్తె హిమబిందు తెలిపారు.

### సీఆర్ నాయుడు మృతికి టీడబ్ల్యూజేఎఫ్ సంతాపం

సీనియర్ జర్నలిస్టు సి.రంగయ్య నాయుడు మరణం పట్ల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.రంగయ్య నాయుడు మృతికి ఆయన సంతాపం, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పత్రికా రంగంలో ఇన్నేళ్ళు జర్నలిస్టుగా పని చేసినా తాను ప్రభుత్వం నుంచి ఇంటి స్థలం పొందలేకపోయాననే బాధను రంగయ్య నాయుడు చాలా సార్లు వ్యక్తపరిచేవారు. 2008లో ఆయన గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటీవ్ హౌసింగ్ సొసైటీలో సభ్యులుగా చేరారు. ఐదు దశాబ్దాలుగా పత్రికారంగంలో ఆయన అందించిన అక్షర సేవలు మరువలేనివని పేర్కొంటూ మామిడి సోమయ్య రంగయ్య నాయుడుకు నివాళులర్పించారు.

# అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి..

## మిషన్ భగీరథ మంచినీటి పంపిణీ వ్యవస్థలో ఆటంకాలు తొలగించండి..

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి..



**ప్రజావినికిడి,(పటాన్చెరు):**
సింగూర్ డ్యాం మరమ్మత్తు సమయంలో ప్రతి గ్రామానికి మంచినీరు అందించేలా ప్రత్యేక ప్రణాళిక..త్వరలో తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన.. గుమ్మడిదల మండలాల పరిధిలోని గ్రామపంచాయతీలలో నూతన అభివృద్ధి పనులకు ప్రణాళిక..
సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి..
పటాన్చెరు నియోజకవర్గ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని..నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు.
బుధవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో పలు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.
పటాన్చెరు డివిజన్ పరిధిలోని సాకి చెరువు,బండ్లగూడ పరిధిలోని దోషం చెరువులలోకి మురుగనీరు చేరకుండా చేపడుతున్న ప్రత్యేక పైప్ లైన్ పనుల పురోగతిపై చర్చించారు. క్షేత్రస్థాయిలో పైపులైన్ నిర్మాణ పనులు నెమ్మదిగా కొనసాగుతున్నాయని.. త్వరితగతిన పూర్తిచేసేలా సంబంధిత కాంట్రాక్ట్ ఏజెన్సీలను ఆదేశించాలని జిహెచ్ఎంసి ఇరిగేషన్ విభాగం ఈఈ మల్లేష్ ను ఆదేశించారు. పటాన్చెరు సాకి చెరువు, రామచంద్రాపురం రాయసముద్రం చెరువుల సుందరీకరణ పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు.నిధుల అంశంలో ఇబ్బందులు తలెత్తితే తన దృష్టికి తీసుకొని రావాలని.. ఉన్నతాధికారులతో చర్చించి నిధులు మంజూరు చేయిస్తానని అధికారులకు సూచించారు.తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని పోచారం రెవిన్యూ పరిధిలో పాలిటెక్నిక్ కళాశాల, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవనాలకు త్వరలోనే భూమి కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయబోతుందని తెలిపారు.భవనాల నిర్మాణాలకు సైతం నిధులు కొరత లేకుండా చూస్తున్నామని తెలిపారు.
నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలు, మున్సిపాలిటీల పరిధిలో మిషన్ భగీరథ ద్వారా అందిస్తున్న మంచినీటి పంపిణీ అంశంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని..
ప్రజల నుండి ఫిర్యాదులు అందుతున్నాయని సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జాతీయ రహదారి విభాగం అధికారులతో సమన్వయం చేసుకుంటూ మంచినీటి పంపిణీ అంశంలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని మిషన్ భగీరథ ఎస్ ఈ రఘువీర్ ను ఆదేశించారు.పరిశ్రమలకు మంచినీరు అందించడం ఎంత ముఖ్యమో..ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా మంచినీటి అందించడం అంతకంటే ప్రాధాన్యత అంశమని తెలిపారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఏర్పాటు అవుతున్న కాలనీలకు సైతం మంచినీటిని అందించేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. మంచినీటి పంపిణీ అంశంలో అలసత్వం వహిస్తే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి
వస్తుందని అధికారులను హెచ్చరించారు. వచ్చేనెల 10వ తేదీ లోపు పంపిణీ అంశంలో గల ఇబ్బందులు పూర్తిస్థాయిలో తొలగిస్తామని సంబంధిత అధికారులు ఎమ్మెల్యే జిఎంఆర్ కు తెలిపారు.డిసెంబర్ నెల నుండి సింగూర్ డ్యాం మరమ్మత్తులు చేపడుతున్న సందర్భంగా సంవత్సరం పాటు మంచినీటి పంపిణీ ఆపివేయడం జరుగుతుందని సంబంధిత అధికారులు ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకెళ్లారు.సింగూరు ద్వారా పంపిణీ జరుగుతున్న గ్రామాలు,పట్టణాలు, డివిజన్ల పరిధిలో మంచినీటి ఇబ్బందులు తలెత్తకుండా కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా అందించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. త్వరలోనే సంబంధిత ఉన్నత అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.
పటాన్చెరు మండల పరిధిలోని భానూరు, క్యాసారం,నందిగామ, గుమ్మడిదల మండల పరిధిలోని అనంతారం, కానుకుంట,కొత్తపల్లి, మంబాపూర్, నాగిరెడ్డిగూడెం, నల్లవల్లి,రామిరెడ్డి బావి,వీరారెడ్డిపల్లి, తదితర గ్రామాల పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులను సంబంధిత ఎంపీడీవోలు, కార్యదర్శులతో చర్చించారు.గ్రామ పంచాయతీల పరిధిలో నిధులు కొరత మూలంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని సంబంధిత కార్యదర్శులు ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం అందించే నిధులతోపాటు సిఎస్ ఆర్ నిధులను అభివృద్ధి పనులకు కేటాయించనున్నట్లు తెలిపారు.ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా మంజూరైన నిధులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేయాలని కోరారు. గుమ్మడిదల నుండి కానుకుంట మీదుగా నూతనకల్ వరకు రహదారి నిర్మాణ పనులను అతి త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు.నూతన అభివృద్ధి పనులకు సంబంధించి పూర్తిస్థాయి నివేదికలు సిద్ధం చేయాలని.. ప్రభుత్వంతో చర్చించి నిధులు కేటాయిస్తానని తెలిపారు.
తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కర్దనూరు, ఘనాపూర్,వెలిమెల, కొల్లూరు,తెల్లాపూర్, ఉస్మాన్ నగర్ పరిధిలో 6 కోట్ల 80 లక్షల రూపాయలతో చేపట్టబోయే అభివృద్ధి పనులకు వచ్చే వారంలో శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీల పరిధిలో విలీనమైన గ్రామాలలో ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు.అభివృద్ధి పనుల్లో లసత్వం వహించవద్దని. నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.

# కన్నీరు తెప్పిస్తున్న రైతుల గోస

## - రైతుల యాడాది కష్టం వర్షార్పణం

### అకాల వర్షాల వల్ల నష్టపోయిన పత్తి రైతులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

### బిజెపి సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
రాష్ట్రంలో అకాల వర్షాలవల్ల నష్టపోయిన పత్తి రైతులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని బిజెపి సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు.కొత్తూరు మండలంలోని తీగపూర్ గ్రామంలో అధిక వర్షాల వల్ల దెబ్బ తిన్న పత్తి పంటను పరిశీలించడం జరిగింది.రాష్ట్ర వ్యాప్తంగా అకాల వర్షాల వల్ల పత్తి పంటలు యాభై శాతం దెబ్బ తిన్న కూడ ఇప్పటి వరకు ఏ ఒక్క అధికారి కూడ పంటలను పరామర్శించలేదు అని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పత్తి రైతులను ఆదుకొని ఎకరానికి 50 వేల రూపాయలను నష్ట పరిహారం అందించాలని అన్నారు.దేశప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రవేశ పెట్టిన పసల్ బీమా యోజన పథకం రాష్ట్ర ప్రభుత్వం ఇంప్లిమెంటేషన్ చేసినుంటే రైతులకు మేలు జరిగేది అని అన్నారు.ఇకనైనా అధికార పార్టీ నాయకులు,అధికారులు కళ్ళు తెరిచి గ్రామాల్లో పర్యటించి రైతులకు భరోసా కల్పించవలసిన అవసరం ఎంతైన ఉందని అన్నారు.

# బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్‌ను మర్యాదపూర్వకంగా కలసిన నెల్లి శ్రీవర్దన్ రెడ్డి






**ప్రజావినికిడి,(షాద్ నగర్):**తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్ ని మర్యాదపూర్వకంగా కలిసి,కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి మహా ప్రసాదం అందించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావుని కలసి స్వామి వారి ప్రసాదం అందజేశారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

## హాజరైన అధికారులు,స్థానిక నాయకులు,లబ్ధిదారులు



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
నియోజకవర్గ కేంద్రంలోని ఫరూక్ నగర్ మండల పరిషత్ సమావేశ మందిరంలో ఫరూక్ నగర్ మండలం,షాద్ నగర్ టౌన్,కేశంపేట మండలాలకు సంబంధించిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,అదే విధంగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీఖాన్,మండల తహసిల్దార్ నాగయ్య,ఎంపీడీవో బన్సీలాల్,తదితర స్థానిక నాయకులతో కలిసి చెక్కులు జారీ చేశారు.ఫరుక్ నగర్ మండలానికి సంబంధించి 54 కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు అందజేయగా,అలాగే కేశంపేట మండలానికి 21 మందికి, షాద్ నగర్ పట్టణానికి సంబంధించి మరో 50 చెక్కులు పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే శంకర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ లబ్ధిదారులతో మాట్లాడుతూ, ప్రభుత్వం పేద ప్రజలను అన్ని విధాల ఆదుకునేందుకు ముందుకు వెళుతుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బడుగు బలహీన వర్గాల ప్రజలతో పాటు అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధిలో ముందుకు తీసుకు వెళ్లే విధంగా ఆర్థికంగా చేయూతను అందిస్తున్నారని తెలిపారు.పేద ప్రజలకు ఉచిత బస్సు,సబ్సిడీపై సిలిండర్,రేషన్ దుకాణాలలో సన్న బియ్యం,రైతులకు ఉచిత కరెంటు, రైతు భరోసా,రుణమాఫీ,ఇలా అన్ని విధాల అభివృద్ధి పనులు చేపడుతున్నారని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి వాటిని ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామాల్లో నిర్మిస్తున్నారని పేర్కొన్నారు. దశలవారీగా అన్ని రంగాలను అభివృద్ధి చేస్తూ అన్ని వర్గాల ప్రజలను ఆదరిస్తూ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కేశంపేట మాజీ జెడ్పిటిసి తంద్ర విశాల శ్రవణ్ రెడ్డి,తహసిల్దార్ నాగయ్య,ఎంపీడీవో బన్సీలాల్,మండల పార్టీ అధ్యక్షులు చల్లా శ్రీకాంత్ రెడ్డి,బాల రాజ్ గౌడ్,కేశంపేట మండల పార్టీ అధ్యక్షుడు వీరేశం,మార్కెట్ డైరెక్టర్ కరుణాకర్,మాధవులు,ముబారక్ అలీ ఖాన్,లింగారెడ్డిగూడెం అశోక్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# రహమత్ నగర్ డివిజన్ లో ఇంటింటి ప్రచారం

## పాల్గొన్న మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్,మాజీ ఎమ్మెల్యేలు రాజేందర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డిలు,బీఆర్ఎస్ శ్రేణులు





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఎక్కడికెళ్లిన మాగంటి గోపీనాథ్ చేసిన అభివృద్దే కనిపిస్తుందని షాద్ నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వై.రవీందర్ యాదవ్ అన్నారు.బుధవారం రోజు స్థానిక మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి,మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్,మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి తదితరులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఇంటి ఇంటికి వెళ్ళి కారు గుర్తుకు ఓటు వేసి మాగంటి సునీతని గెలిపించాలని అభ్యర్థించారు. బీఆర్ఎస్ ప్రచారానికి ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుందని, రానున్న ఎన్నికల్లో మాగంటి సునీత ను భారీ మెజారిటీతో గెలుపొందుతారని అన్నారు.

# ఎస్టీ జాబితా నుండి లంబడాలను తొలగించాలి

## ఆదివాసీ జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్


## ఛలో ఐటీడీఏ ఏటూరునాగారం నవంబర్,3 విజయవంతం చేయాలి...




**ప్రజావినికిడి,(వాజేడు):అక్టోబర్, 30,**
వాజేడు మండలం పేరూరు గ్రామంలో నవంబర్,3 న ఆదివాసి జయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఏటూరునాగారం ఐటిడిఏ ముట్టడి కరపత్రాలు ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా జెఏసి నాయకులు మాట్లాడుతూ,1976 లో అక్రమ మార్గంలో లంబాడిలను ఎస్టి జాబితాలో కలపడం వలన ఆది మా తెగలకు తీరని అన్యాయం జరిగింది అన్నారు.సుప్రీంకోర్టు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు ఇచ్చిన నోటీసులకు నాలుగు వారాలు గడువు ఇచ్చిన ఇంత వరకు రాష్ట్ర ప్రభుత్వం మౌనం పాటించడం సరైన పద్ధతి కాదని మందలించారు.దొడ్డి దారిన వచ్చిన లంబాడీల పై ప్రభుత్వాలు ఖచ్చితమైన వాస్తవమైన నివేదికలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో ఆస్తిత్వం ప్రమాదంలో ఉన్న 9 ఆదివాసి తెగల మనుగడను కాపాడుటకు ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసారు. లంబాడీలు రాజస్థాన్ లో ఓసి లుగా, మహారాష్ట్రలో బిసి లుగా,కర్ణాటకలో ఎస్సి లుగా ఉన్న లంబాడాలు తెలంగాణకి విపరీతంగా వలసలు పెరిగి నేడు 60 లక్షలకు పైగా జనాభా ఉన్నారని,లంబాడీల వలసలతో ఆదివాసీలు రాజ్యంగా ఫలాలు అందుకో లేక పోతున్నారని గుర్తుచేశారు.చట్ట బద్ధత లేని లంబాడీలు అన్ని రంగాలలో మోసం చేస్తూ ఆదివాసీలకు రాజ్యాంగపరంగా చెందాల్సిన రిజర్వేషన్ లు లాక్కొని తింటుంటే 50 సం:లకు పైగా అక్రమంగా ఎస్టీ జాబితాలో కొనసాగుతున్న లంబాడాలను వెంటనే షెడ్యూల్ తెగల జాబితా నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.నవంబర్ 3 ఛలో ఐటీడీఏ ఏటూరునాగారం ముట్టడి కార్యక్రమానికి విద్యార్థులు,ఉద్యోగులు,మహిళలు, ఆదివాసీ ప్రజలు పెద్ద ఎత్తున కదిలి రావాలని ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర నాయకులు పాయం జానకిరమణ,జెఏసి జిల్లా నాయకులు దబ్బకట్ల సుమన్, గొండ్వానా సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్,ప్రధాన కార్యదర్శి చింత మోహన్,ఆదివాసీ సంక్షేమ పరిషత్ డివిజన్ అధ్యక్షుడు టింగ బుచ్చన్న, బొద్దెబోయిన సురేష్, తొర్రెం సంతోష,గ్రామ పెద్దలు గొట లాలయ్య, కుర్సం సాయిబాబు, యూత్ కమిటీ గొట రాంబాబు,గొడ్డే రఘు, తొర్రం శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

# చలో కలెక్టరేట్ ధర్నా కార్యక్రమం

## ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి..




**ప్రజావినికిడి,(షాద్ నగర్):**విద్యార్థిని విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.భారీ వర్షాలను సైతం లెక్కచేయకుండా పెద్ద సంఖ్యలో చలో కలెక్టరేట్ ధర్నా కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం షాద్ నగర్ నియోజకవర్గ అధ్యక్షులు శీలం శ్రీకాంత్ బీఆర్ఎస్వి నాయకులు పాల్గొన్నారు. బుధవారం రోజు బిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చలో కలెక్టరేట్ ధర్నా కార్యక్రమంలో భాగంగా రంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట బీఆర్ఎస్వీ నాయకులతో కలిసి ధర్నా నిర్వహించడం జరిగింది..వేంటనే ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయాలని ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

# ఏసీబీ వలలో యాదగిరిగుట్ట ఆలయ ఎలక్ట్రిసిటీ ఎస్ఈ రామారావు..

## దేవాదాయ శాఖలో పెద్ద అవినీతి చేప చిక్కింది..




**ప్రజావినికిడి,(యాదగిరిగుట్ట):** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ఎలక్ట్రిసిటీ ఎస్ఈగా పనిచేస్తున్న రామారావు బుధవారం ఉప్పల్ లో లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు.రూ. 1,90,000 లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.రామారావు గత కొన్నేండ్లుగా యాదగిరిగుట్ట దేవస్థానం ఎలక్ట్రిసిటీ విభాగంలో పలు హోదాలలో విధులు నిర్వహిస్తున్నాడు. గతంలో కూడ రామారావుపై చాల రకాలు అవినీతి ఆరోపణలు వచ్చి సస్పెండ్ అయ్యాడు. రామారావు కూడబెట్టిన అక్రమ ఆస్తుల గురించి ఏసీబీ అధికారులు దృష్టి పెట్టినట్లు సమాచారం. ధర్మాదాయ శాఖ చరిత్రలో ఎస్.ఈ స్థాయి అధికారి,గుట్ట దేవస్థానంలో ఈ స్థాయి అధికారి ఏసీబీకి పట్టు పడడం ఇదే ప్రథమం.గద్ద కొన్నేళ్లుగా రామారావుపై అవినీతి ఆరోపణలు పెద్ద ఎత్తున రావడం సర్వసాధారణమైపోయింది.ఉప్పల్లోని మెడిప్లస్ మెడికల్ షాప్ వద్ద జరిగిన ఈ ట్రాప్ తర్వాత రామారావును యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం లోని ప్రధాన కార్యాలయానికి తీసుకువచ్చారు. రామారావు ఇటీవల చేసిన సంతకాలు, తీసుకున్న ప్రాధాన్యత కలిగిన అంశాలు తదితర వివరాలపై ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది.అలాగే బినామీ ఆస్తులను కూడా భారీగా కలిగి ఉన్నాడన్న ఆరోపణలు ఉన్నాయి. యాదగిరిగుట్టపై కొంతమంది అధికారులు భారీగా అవినీతి అక్రమాలు చేసి కోట్లలో అక్రమ సొమ్ము సంపాదించిన ఆరోపణలు ఉన్నాయి ఆ అధికారులపై ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు.

# మాజీ మంత్రి హరీష్ రావు కు మహేష్ కుమార్ గౌడ్, మధుయాష్కి గౌడ్ పరామర్శ..





**ప్రజావినికిడి,(హైదరాబాద్):**మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ని టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తో కలిసి టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ పరామర్శించారు. హరీష్ రావు తండ్రి సత్యనారాయణరావు మంగళవారం మరణించిన నేపథ్యంలో బుధవారం రోజు మధ్యాహ్నం వారు..కోకాపేట క్రిన్స్ విల్లాస్ లోని హరీష్ రావు నివాసానికి వెళ్లి సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. హరీష్ రావు ని పరామర్శించి తమ సానుభూతిని తెలిపారు.

# ఎల్లారెడ్డి గూడలో మాగంటి సునీతమ్మ ఎన్నికల ప్రచారం

### పాల్గొన మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితాఇంద్రా రెడ్డి,ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..



**ప్రజావినికిడి,(జూబ్లీహిల్స్):** జూబ్లీహిల్స్ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీతమ్మను కేసీఆర్ చేసిన అభివృద్ధిని చూసి గెల్పిస్తామని ప్రజలే స్వచ్ఛందంగా చెప్తున్నారని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు.సోమాజిగూడ డివిజన్ లోని ఎల్లారెడ్డిగూడలో మాగంటి సునీతమ్మ ఇంటింటి ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి గారు ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ ప్రచారంలో మాజీ కార్పోరేటర్ మహేష్ యాదవ్,భూత్ ఇన్చార్జులు,స్థానిక నాయకులుతదితరులు పాల్గొన్నారు.



# తార్నాక జలమండలిలో నాసిరకం పనులు..

## మరమ్మత్తుల పేరుతో కాసులు దండుకుంటున్న అధికారులు, కాంట్రాక్టర్లు..

### డిప్యూటీ జనరల్ మేనేజర్ నిర్లక్ష్యం.. అధికారులకు ధన లాభం.. రహదారిపై తాగునీరు పారుతున్న పట్టించుకోని అధికారులు..

### తార్నాక చౌరస్తా, రాజ్యాంగాబి లేఖన కార్యాలయం ముందు నిత్యం తాగునీరు రోడ్డు పాలు..

**ప్రజావినికిడి, (తార్నాక):**
తార్నాక జలమండలి కార్యాలయంలో అవినీతి,అక్రమాలు రాజ్యమేలుతున్నాయి. ప్రజల సొమ్ము కాంట్రాక్టర్లు గద్దల్ల తినేస్తున్నారు. నాసిరికం పనులు చేయిస్తూ రోడ్లపై తాగునీరు, మురుగనీరు యదేచ్ఛగా పారుతున్న పట్టించుకునే నాధుడే లేకుండా పోయాడు. రహదారులపై ప్రజా ప్రతినిధులు,ఉన్నత అధికారులు తిరుగుతున్న వాళ్ళ దృష్టికి రాకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. అధికారులు కాంట్రాక్టర్లు చేస్తున్న నాసిరకం పనులతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. దీనిపై ఎప్పటికప్పుడు స్పందించవలసిన జలమండలి ఉన్నతాధికారులు నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరిస్తున్నారు. డీజీఎం,జనరల్ మేనేజర్ అసలు పట్టించుకోవడంలేదని తార్నాక రహదారులపై తాగునీరు ఏరులై పారుతున్న నిమ్మకు నేరెత్తనట్లు వ్యవహరిస్తున్నారు. అధికారులకు లక్షల్లో జీతాలు వస్తున్న కాంట్రాక్టర్ల కమిషన్లకు కక్కుర్తి పడి నాసిరకం పనులు చేయిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. తార్నాక చౌరస్తాలో సన్మాన్ హోటల్ వద్ద, వెంకట్ రెడ్డి స్వీట్ హౌస్ ముందు, రాజ్యాంగాబి లేఖన కార్యాలయం ముందు గత కొంతకాలంగా తాగునీరు రోడ్డు పాలవుతుంటే పట్టించుకోకపోవడంతో స్థానికులు, వాహనాదారులు జలమండలి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానికులు ఫిర్యాదు చేసిన పత్రికలో కథనాలు వచ్చిన జలమండలి అధికారులు అసలు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని దీనిపై ఉన్నత అధికారులు చర్యలు తీసుకోకుండా ఎందుకు మౌనం వహిస్తున్నారని వాహనాదారులు ఆరోపిస్తున్నారు. అందులో భాగంగా జలమండలి పరిధిలో కాంట్రాక్టర్ల అవినీతి అంతా ఇంతా కాదు దస్తుతో మరమత్తు పనులు చేయించి కోట్లు గడిస్తున్నారు. మ్యాన్ హోల్స్ మరమత్తు పనులను మూడునాళ్ళ ముచ్చటగా తూతూ మంత్రంగా చేసి వదిలేస్తున్నారు. రహదారిపై ఇలా చేయడంతో నిత్యలు ప్రమాదాలు జరుగుతున్నాయి ఇక్కడ కాంట్రాక్టర్ గత కొన్ని సంవత్సరాలుగా పాతుకుపోయి అధికారులకు లంచాల ఆశ చూపి నాసిరకం పనులు చేయిస్తూ ప్రజల సొమ్మును అడ్డంగా దిగమింగుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. తార్నాక జలమండలి పరిధిలో జరుగుతున్న అవినీతి అక్రమాలను విజిలెన్స్ అధికారులు పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తాగిస్తోంది. జలమండలి లో విజిలెన్స్ అధికారులకు కాంట్రాక్టర్ల నుండి నెల నెల మామూలు వెళ్తున్నాయా.? అందుకోసమే పట్టించుకోవడం లేదా.? అంటూ స్థానికులు మండిపడుతున్నారు. ఇంత అద్వాన్నంగా మ్యాన్ హోల్స్ మరమ్మత్తులు చేస్తుంటే మేనేజర్, డిప్యూటీ జనరల్ మేనేజర్,జనరల్ మేనేజర్ ఏం చేస్తున్నారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.మ్యాన్ హోల్ చేసిన నెలరోజులు లోపటే సిమెంటు పోవడం గుంతలు పడడం జరుగుతుందని తిరిగి మరమత్తులు చేస్తూ ఉండడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది.అయిన అలాంటి అవినీతి కాంట్రాక్టర్లకే అధికారులు పనులు అప్పగించి కమిషన్లు దండుకుంటున్నారు. ఇంత జరుగుతున్న ఈ వ్యవహారం విజిలెన్స్ అధికారుల దృష్టికి రాలేదా.? మరి అధికారులు నిద్రపోతున్నారా.? అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు.ఏది ఏమైనా జలమండలి పరిధిలో అవినీతి అక్రమాలు రాజమేలుతున్నాయని వాటిపై ప్రత్యేకంగా ఎండి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



# సంగారెడ్డి మున్సిపాలిటీ కి 18 కోట్ల 70 లక్షలు, సదాశివపేట మున్సిపాలిటీ కి 18 కోట్ల 70 లక్షల రూపాయల నిధులను ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తో మంజూరు చేయించిన నిర్మల జగ్గారెడ్డి..

**ప్రజావినికిడి,(సంగారెడ్డి):**సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీ లకు కలిపి 37 కోట్ల 40 లక్షల కోట్ల రూపాయల మంజూరు..త్వరలో ప్రారంభం కానున్న పనులుసంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీ లలో పలు అభివృద్ధి పనుల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారం తో జగ్గారెడ్డి 37 కోట్ల 40 లక్షల రూపాయలు మంజూరు చేయించారు.ఈ అభివృద్ధి పనులకు సంబంధించి అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవల్మెంట్ ఫండ్ కింద నిధులు విడుదల చేస్తూ,ప్రభుత్వం మంగళవారం జి.ఓ విడుదల చేసిందిసదాశివ పేట మున్సిపాలిటీ లో పనుల..
సిసి రోడ్లు,డ్రైన్ ల నిర్మాణంసదాశివపేట మున్సిపాలిటీ లోని ఊబ చెరువు సుందరీకరణ కోసం 1.5



కోట్లు..గాంధీ చౌక్ సుందరీకరణ కోసం 50 లక్షలు..
అయ్యప్ప టెంపుల్ నుండి పిస్ఎంఎల్ వరకు సెంట్రల్ మీడియం, సెంట్రల్ లైటింగ్ కోసం 1.6 కోట్లు..డబుల్ బెడ్ రూం పరిసరాల్లో కనీస సౌకర్యాల కోసం 50 లక్షలు..మున్సిపాలిటీ పరిధి లో హై మాస్ట్ లైటింగ్ ఏర్పాటు కోసం 30 లక్షలు
గురు నగర్ కాలనీ లో పార్క్ డెవల్మెంట్ కోసం 50 లక్షలు
సంగారెడ్డి మున్సిపాలిటీ లో చేపట్టబోయే పనులు
విలీన గ్రామాల్లో సి సి రోడ్ల కోసం 2 కోట్ల రూపాయలు, సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధి లో ఇంటర్నల్ సి సి రోడ్లు 8.26 కోట్లు సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధి లో వరద నీరు మళ్లింపు కోసం ప్రత్యేక డ్రైన్ ల నిర్మాణం కోసం 5.09 కోట్లుమున్సిపాలిటీ పరిధి లో పార్క్ ల అభివృద్ధి కోసం 1 కోటి 35 లక్షలుసంగారెడ్డి పట్టణం లో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం కోసం 2 కోట్లు

# మూడు జిల్లాల్లో నేడు స్కూళ్లకు సెలవు

### సిద్దిపేట, హన్మకొండ, ములుగులకు వర్తింపు

హైదరాబాద్,**అక్టోబర్ 29 ప్రజావినికిడి,**
మొంథా తుఫాన్ ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా సిద్దిపేట, హన్మకొండ, ములుగు జిల్లాల్లో బుధవారం తెల్లవారుజాము నుంచి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండటంతో నదులు, వాగులు పొంగిప్రవహిస్తున్నాయి. రహదారులపై నీరు చేరి రాకపోకలు అంతరాయం ఏర్పడింది. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని అధికారులు అప్రమత్తమయ్యారు. జిల్లా కలెక్టర్లు, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అధికారులు సంయుక్తంగా సమీక్ష నిర్వహించి, వర్షపాతం తీవ్రతను దృష్టిలో ఉంచుకుని గురువారం సిద్దిపేట, హన్మకొండ, ములుగు జిల్లాల్లోని అన్ని విద్యాసంస్థలకు సెలవు




ప్రకటించారు. పాఠశాలలు, కళాశాలలు, ప్రైవేట్ విద్యాసంస్థలు ఈ నిర్ణయానికి లోబడుతాయి. అలాగే వాతావరణ శాఖ హెచ్చరికలను పరిగణనలోకి తీసుకుని అధికారులు ప్రజలను జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తుఫాన్ ప్రభావం కొనసాగుతున్నందున అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని విజ్ఞప్తి చేశారు. తక్కువ ఎత్తు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే సమీపంలోని సురక్షిత ప్రదేశాలకు తరలించేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. హన్మకొండ పట్టణంలోని పలు ప్రాంతాల్లో రోడ్లపై నీరు నిలిచిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ములుగు జిల్లా ఏటూరు నాగారం, గోవిందరావుపేట, తాడ్వాయి, వెంకటాపురం మండలాల్లో వాగులు పొంగి రహదారులు తెగిపోయాయి. కొందరు గ్రామాలు రోడ్డు మార్గం ద్వారా సంబంధాలు కోల్పోయాయి. స్థానిక ఎన్డీఆర్ఎఫ్, ్ర÷ర్ సిబ్బంది అప్రమత్తంగా ఉండి సహాయక చర్యలకు సిద్ధంగా ఉన్నారు. అధికారులు ప్రజలకు హెచ్చరికలు జారీ చేసి, పరిస్థితి అదుపులోకి వచ్చే వరకు జాగ్రత్తలు పాటించాలని సూచిస్తున్నారు.

# రహదారి నిర్మాణాల వద్ద క్యూఆర్ కోడ్

### పారదర్శకతకు పెద్దపీట వేసే యోచన

### నిర్మాణ వ్యవహారాలపై ప్రజలు తెలుసుకునే అవకాశం

### కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ వెల్లడి

న్యూఢిల్లీ,**అక్టోబర్ 29 ప్రజావినికిడి,**
దేశవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రధాన రహదారులపై క్యూఆర్ కోడ్ స్కానర్‌లను ప్రవేశపెట్టాలని కేంద్ర రహదారులు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ప్రతిపాదించారు. దీంతో రోడ్ల న ఇర్మాణానికి సంబంధించిన అన్ని వివరాలు తెలుసుకునే వీలు కలుగుతుందన్నారు. మౌలిక సదుపాయాల అభివృద్ధిలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంచడానికి ఇవి ఉపయోగ పడతాయన్నారు. పౌరులు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే ఆ ప్రాజెక్టు కోసం పని చేసిన కాంట్రాక్టర్లు, ఇంజినీర్లు,



నిర్మాణానికి మంజూరుచేసిన బడ్జెట్, గడువు, నిర్వహణ వంటి కీలక వివరాలు వెల్లడవుతాయని పేర్కొన్నారు. 'స్మార్ట్ రోడ్ల భద్రత' అనే అంశంపై దిల్లీలో నిర్వహించిన ఓ సమావేశంలో ప్రసంగించిన గడ్కరీ ఈ వ్యాఖ్యలు చేశారు. రోడ్లు బాగా లేకపోతే అందరూ తననే నిందిస్తారని.. మొత్తం వ్యవస్థ చేసిన తప్పునకు తాను మాత్రమే ఎందుకు తిట్లు తినాలని, సోషల్ మీడియాలో ఆరోపణలపై ఎందుకు స్పందించాలని నితిన్ గడ్కరీ చమత్కరించారు. అందుకే రోడ్లకు సంబంధించిన సమాచారమంతా ప్రజలకు బహిర్గతం చేయాలనే ఉద్దేశంతో ఈ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అప్పుడే రోడ్ల నిర్మాణంలో అవినీతికి పాల్పడే అధికారులకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. రోడ్లపై క్యూఆర్ కోడ్‌లను ఏర్పాటు చేయడం వల్ల దానిని మంజూరు చేసిన మంత్రి ఎవరు, దాని నిర్మాణం కోసం పనిచేసిన కార్యదర్శులు, కాంట్రాక్టర్లు, ఇంజినీర్లు వారి ఫోన్ నంబర్లు, ఫొటోతో సహా అన్ని వివరాలు ప్రజలకు, విలేకరులకు అందుబాటులో ఉంటాయి. ఆయా రోడ్లపై ఏదైనా సమస్య వస్తే వారు నేరుగా ఆ అధికారులనే ప్రశ్నించే అవకాశం ఉంటుందని అన్నారు. ఇది ప్రధానంగా ప్రజల్లో బాధ్యతను పెంచుతుందని, వివరాలు తెలుసుకునే వీలుంటుందని అన్నారు.

# ఓటర్ల జాబితా సవరణలు అవసరమే !

**అక్టోబర్ 29 ప్రజావినికిడి,**

ఓటరు నమోదు ప్రక్రియలో లోపాలను సరిచేయడంలో కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికీ పక్కా ప్రణాళిక లు చేపట్టడం లేదు. ఆధార్ తరహాలో పర్మినెంట్ నంబర్ వచ్చేలా, మార్పులు చేర్పులు చేసుకునేలా వ్యవస్థను పటిష్టం చేయడం లేదు. సాంకేతికంగా ఇంతగా అభివృద్ధి చెందిన దశలో ఇసి సాంకేతికతను అందిపుచ్చుకోవడం లేదు. బీహార్‌ల చేపట్టిన ఓటర్ల సవరణ సర్ తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. అయితే అందులో విపక్ష కాంగ్రెస్ పార్టీ కుట్రకోణం కూడా ఉంది. ఓట్లను తొలగిస్తే ప్రజలు తిరుగుబాటు చేయాలి. తమ ఓట్లు గల్లంతు అయ్యాయని చెప్పాలి. కానీ ఎక్కడా ఇలాంటి ఆరోపణలు రాలేదు. ఒకవేళ ఒకటిరెండుచోట్ల వచ్చినా, స్థానిక అధికారులను కలిసి వారు తమ ఓటును పునరుద్దరించుకున్నారు. పెద్ద మొత్తంలో ఓట్లు గల్లంతు అయినట్లుగా ..ఓట్ చోరీ గురించి ఆరోపణలు చేసి, అభాసుపాలయిన రాహుల్ గాంధీ ఎక్కడా ఓట్ల గల్లంతుపై ఒక్కటంటే ఒక్క అఫిడవిట్ దాఖలు చేయలేకపోయారు. సుప్రీం కూడా ఇదే సూచించింది. ఓట్లు గల్లంతయిన వివరాలను సమర్పించాలని కోరితే రాహుల్ ఇప్పటికీ ముందుకు రాలేకపోయారు. అంటే ఇందులో ప్రచారయావ తప్ప నిజాలు లేవని తెలుస్తోంది. ఈ క్రమంలో దేశంలోని మరికొన్ని రాష్ట్రాల్లో సర్ ప్రక్రియను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ చేపట్టనున్నట్లు భారత ఎన్నికల సంఘం ప్రకటించింది. దేశంలో చనిపోయిన వారి ఓట్లతో పాటు అక్రమంగా చొరబాటు ద్వారా వచ్చిన వారి ఓట్లను గుర్తించి తొలగిచాల్సిందే. ఇందులో ఎలాంటి రాజీపడాల్సిన అవసరం లేదు. మన ఓటర్ల జాబితాలో దేశ విద్రోహశక్తులు చేరి, మన ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేసే చర్యలు వ్యతిరేకించాల్సిందే. రోహింగ్యాలు. బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా వచ్చి తిష్టవేసిన వారి ఓట్లను నిర్దాక్షిణ్యంగా తొలగించాల్సిందే. ఎన్నికల పక్రియకు రెండు నెలల ముందు బీహార్‌లో చేపట్టిన ఎస్ఐఆర్‌పై విమర్శలు వెల్లువెత్తడంతో అత్యున్నత న్యాయస్థానంలో పలు కేసులు దాఖలయ్యాయి. విచారణ చేపట్టారు. ఓట్ల తొలగింపు ఆధారాలు చూపుతూ అఫిడవిట్ దాఖలు చేయాలని విపక్షనేత రాహుల్‌కు సుప్రీం సూచించింది. అయితే దీనిపై ఆయన ఒక్క అఫిడవిట్ కూడా దాఖలు చేయలేదు. ప్రస్తుత దశలో వివిధ రాష్ట్రాల్లో 51 కోట్ల మందిపైగా ఓటర్ల వివరాలు నిగ్గుతేల్చే ఎస్ఐఆర్‌ను చేపట్టడం ప్రజాస్వామ్యం పట్ల నిబద్ధతను చాటుకోవడంగానే చూడాలి. ఈ వ్యవహారంలో రాజకీయ పార్టీలు తప్పుదోవ పట్టించే ప్రకటనలు మానాలి. స్థానిక సంస్థలకు, రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు జరుగుతున్న ప్రస్తుత తరుణంలో ఎస్ఐఆర్ చేపట్టవద్దని కేరళ






శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించడం రాజకీయ దురుద్దేశంతో కూడుకున్నదే. ఇది ఓ రకంగా ఓఎన్నికల సంఘం విధుల్లో తలదూర్చడమే అవుతుంది. ఎవరు ఓటరో కాదో తేల్చుకునే బాధ్యత ఎన్నికల సంఘానిదే. ప్రసాజ్వామ్య వ్యవస్థలో ఓటర్ల జాబితాను ఎప్పటికప్పుడు సరిచేయడం అత్యవసరం. ప్రజలు తమ ఉపాధి, విద్య, ఉద్యోగం తదితర అవసరాల కోసం అనేక ప్రాంతాలకు వెళుతుంటారు. కొంతమంది చనిపోవడం, 18 ఏళ్లు నిండినవారు కొత్తగా నమోదు కావడం కూడా జరుగుతుంది. ఈ క్రమంలో ఓటర్ల జాబితా ఆధునీకరణ పక్రియ అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంగా, రాజకీయ పక్షపాత రహితంగా, అనుమానాలకు తావివ్వని విధంగా చేపట్టాల్సిందే. స్వేచ్ఛాయుత, నిష్పక్షపాతమైన ఎన్నికలు భారత రాజ్యాంగ మౌలిక వ్యవస్థకు మూలస్తంభం లాంటిది. వాటిని నిర్వహించే ఎన్నికల కమిషన్ ఈ వ్యవస్థను బలోపేతం చేస్తూ పోవాల్సిందే. అయితే శేషన్ లాంటి వారు ఎన్నికల కమిషనర్‌గా ఉన్న సమయంలో పారదర్శక ఎన్నికలకు అవకాశం ఏర్పడింది. ఆ తరవాత ఎన్నికల కమిషనర్లుగా వచ్చిన వారెవ్వరూ శేషన్ అడుగుజాడల్లో నడవలేదు. ప్రధాని, ప్రతిపక్ష నేత, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తితో కూడిన కమిటీ ఎన్నికల కమిషనర్ల నియామకాలను చేపట్టే విధానాన్ని మోడీ ప్రభుత్వం మార్పు చేసింది. సిజెఐని తొలగించి, ఆ స్థానంలో సీనియర్ కేబినెట్ మంత్రిని సభ్యుడిగా చేర్చింది. ఈ విధానం సరికాదని, ఎన్నికల కమిషనర్ల నియామకంలో అధికార పార్టీకి అనుచితమైన అధికారం ఉండకూడదని ఇచ్చిన సుప్రీంకోర్టు తీర్పును పక్కనపెడుతూ పార్లమెంటులో చట్టం చేసింది. బీహార్ ఎస్ఐఆర్ పక్రియపై సుప్రీంకోర్టు తుది తీర్పు ఇవ్వనే లేదు. ప్రస్తుత పరిస్థితుల్లో తాజాగా దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ చేపట్టడం వల్ల కొందరికి అనుమానాలు రావచ్చు. కానీ ఓటర్ల జాబితాలను నవీకరించుకోవాలన్న సంకల్పాన్ని నిలదీయలేం. కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ తదితర రాష్ట్రాల్లో ఏవైనా అభ్యంతరాలను పక్కన పెడితే నిలదీయాలి. అర్హులైన వారి ఓట్లు గల్లంతయితే అడగాలి. అంతేగానీ ప్రక్రియను చేపట్టడాన్ని నిలదీయడం లేదా బహిష్కరించడం ఫెడరలిజానికి గొడ్డలిపెట్టు. ప్రజాస్వామ్యానికి ఏమాత్రం శ్రేయస్కరం కాదు. సర్ ప్రక్రియ సక్రమంగా సాగడానికి, పారదర్శకంగా జరగడానికి ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు తోడ్పాటును అందించాలి.

# వరి రైతులను నిండా ముంచేసిన తుఫాన్

## పంటపై ఆశ వదిలేసుకోవాల్సిన పరిస్థితి -ప్రభుత్వం తమని ఆదుకోవాలని కోరుతున్న రైతులు

విజయవాడ,**అక్టోబర్ 29 ప్రజావినికిడి,**మొంథా' తుఫాన్ వరి రైతులను నిండా ముంచేసింది. భారీ వర్షాలకు ఈదురుగాలు తోడవడంతో పంటనష్టం మరింత పెరిగింది. బాపట్ల, వేమూరు, రేపల్లె, తెనాలి ప్రాంతాలలో వేల ఎకరాలలో వరి నేలవాలిపోయింది. కంకుల దశకు వచ్చిన వరి పంట పూర్తిగా నేలకొరిగింది. వరుసగా వర్షం కురుస్తుంధంతో పంటపై రైతులు ఆశ వదిలేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. కళ్ల ముందే పంట నాశనం అవుతుండడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం తమని ఆదుకోవాలని కోరుతున్నారు. తుఫాన్ ప్రభావంతో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని వరి పంటలకు అపార నష్టం వాటిల్లింది. చేతికి అంది వచ్చిన సమయంలో వరి పంట నేలకొరిగింది. ఆరుగాలం కష్టించి పండించిన వరి పంటలు నేలపాలు కావడంతో రైతులు గగ్గోలు పెడుతున్నారు. ఎకరానికి 30 వేల నుండి 40 వేల రూపాయల వరకు నష్టం వాటినట్టు వాపోతున్నారు. ఎకరానికి 40 బస్తాలు వచ్చే దిగుబడి ఇప్పుడు 10 నుండి 20 బస్తాలు మాత్రమే వచ్చే పరిస్థితి నెలకొందని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ఎన్టీఆర్ జిల్లాలో మంథా తుఫాను ప్రభావంతో భారీగా వర్షాలు కురుస్తున్నాయి.



లోతట్టు ప్రాంతాలు జలమయ మయ్యాయి. నదీ పరీవాహక ప్రాంతాలలో పూర్తి జాగ్రత్తలు తీసుకుంటున్నాం అని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ అన్నారు. పునరావాస కేంద్రాలు, కొండచరియలు విరిగిపడే ప్రాంతాలలో జాగ్రత్తలు తీసుకుంటున్నా మన్నారు. పంట నష్టాన్ని అంచనా వేసేందుకు డ్రోన్లను వినియోగిస్తున్నామని, బుడమేరు ప్రస్తుతం కంట్రోల్లో ఉందని జిల్లా కలెక్టర్ లక్ష్మీ చెప్పారు. 'మొంథా' తుఫాన్ వరి రైతులను నిండా ముంచేసింది. ఆరుగాలం కష్టించి పండించిన వరి పంటలు నేలపాలు కావడంతో గుంటూరు జల్లా రైతులు గగ్గోలు పెడుతున్నారు. భారీ వర్షాలకు ఈదురుగాలు తోడవడంతో పంటనష్టం మరింత పెరిగింది. బాపట్ల, వేమూరు, రేపల్లె, తెనాలి ప్రాంతాలలో వేల ఎకరాలలో వరి నేలవాలిపోయింది. కంకుల దశకు వచ్చిన వరి పంట పూర్తిగా నేలకొరిగింది. ప్రభుత్వం తమని ఆదుకోవాలని కోరుతున్నారు.

# తుఫాన్‌లకు ముందే పేర్ల జాబితా సిద్ధం

## మొంథా పేరును సూచించిన థాయిలాండ్

అమరావతి,**అక్టోబర్ 29 ప్రజావినికిడి,**




మొంథా.. తుఫాను కారణంగా ఏపీ అతలాకుతలం అవుతోంది. ఇప్పటికే తీరం దాటిన తుఫాను క్రమంగా బలహీనపడుతోంది. తాజా తుఫానుకు థాయ్‌లాండ్ దేశం మొంథా అనే పేరును నిర్ణయించింది. మొంథా అంటే సుందరమైన లేదా సువాసనలు వెదజల్లే పువ్వు అని అర్థం. హిందూ మహాసముద్రం ఉత్తర భాగంలో జనించే తుఫాన్లకు మొత్తం 13 దేశాలు పేర్లు పెడుతుంటాయి. ఇందుకోసం ముందస్తుగానే పేర్లతో కూడిన జాబితాను రెడీ చేశాయి. తుఫాన్లు, వాటి ప్రభావాలు, జరిగిన నష్టం తదితర


విషయాలను పక్కాగా ముదింపు వేసి, సమాచారం సేకరించి పెట్టుకునేందుకు వీలుగా శాస్త్రవేత్తలు తుఫాన్లకు పేర్లు పెట్టే సంప్రదాయానికి తెరతీశారు. అయితే, తుఫాను తీవ్రతకు, దానికి పెట్టే పేరుకు ఎలాంటి సంబంధం ఉండదు. కేవలం వాటిని ఓ క్రమపద్ధతిలో గుర్తించి, అవసరమైన సమయాల్లో అలర్టులు జారీ చేసేందుకు వీలుగా పేర్లను కేటాయిస్తారు. తుఫాన్లకు పేర్లు నిర్ణయించే పక్రియను భారత వాతావరణ శాఖ పర్యవేక్షిస్తుంది. తుఫాన్లకు పెట్టాల్సిన పేర్లను ఆయా దేశాలు ముందుగానే నిర్ణయిస్తాయి. వీటితో కూడిన జాబితా ఎల్లప్పుడూ రెడీగానే ఉంటుంది. భారత్, పాకిస్థాన్, శ్రీలంక, థాయ్‌లాండ్.. ఇలా హిందూమహా సముద్ర ప్రాంతంలోని 13 దేశాలు ఈ పేర్లను నిర్ణయిస్తాయి. లిస్టులోని పేర్లను క్రమపద్ధతిలో తుఫాన్లకు కేటాయిస్తారు. బంగాళాఖాతం లేదా అరేబియా సముద్రంలో వాయుగుండం మొదలై గాలుల వేగం గంటకు 62 కిలోమీటర్లకు చేరినప్పుడు భారత వాతావరణ శాఖ.. జాబితాలోని తదుపరి పేరును ముందుగా అనుకున్న ప్రకారం కేటాయిస్తుంది. ఆ తరువాత వచ్చే తుఫానుకు లిస్టులోని తరువాతి పేరును ప్రకటిస్తారు. ఇక తుఫాన్ పేర్ల లిస్టు ప్రకారం, ఉత్తర హిందూ మహాసముద్ర ప్రాంతంలో (బంగాళాఖాతం, అరేబియా సముద్రం) భవిష్యత్తులో వచ్చే తుఫానుకు సెన్యార్ అని పేరు పెడతారు. ఈ పేరును యూఏఈ నిర్ణయించింది. ఒకసారి వాడిన పేరును మరోసారి వినియోగించరు. మొంథా తుఫాను బంగాళాఖాతంలో మొదలైంది. తొలుత అల్పపీడనంగా మొదలై, క్రమంగా బలం పుంజుకుని తీవ్ర తుఫానుగా మారింది. ఏపీ తీరంవైపు దూసుకొస్తుందని, 28న తీరాన్ని తాకుతుందని భారత వాతావరణ శాఖ ముందే ప్రకటించింది. ఈ మేరకు ఎప్పటికప్పుడు ప్రమాద తీవ్రతను బట్టి హెచ్చరికలను జారీ చేసింది.

# స్పామ్ కాల్స్‌కు ఇక చెక్

## మోసపూరిత కాల్స్ సులువుగా గుర్తింపు -ట్రాయ్ ఆధ్వర్యంలో ట్రూకాలర్ సేవలు

న్యూఢిల్లీ,**అక్టోబర్ 29 ప్రజావినికిడి,**

భారత టెలికమ్యూనికేషన్ రంగంలో ఒక కీలక మార్పు రాబోతోంది. ఇకపై కాల్ వచ్చే సమయంలో నంబర్‌తో పాటు కాలర్ పేరు కూడా కచ్చితంగా కనిపించేలా ట్రాయ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. స్పామ్ కాల్స్‌ను అరికట్టే దిశగా కాలింగ్ నేమ్ ప్రజెంటేషన్ సేవను డీఫాల్ట్ ఫీచర్‌గా ప్రవేశ పెట్టాలని ట్రాయ్ అంగీకరించింది. అక్టోబర్ 28న విడుదలైన ఈ నిర్ణయం ప్రకారం ఇకపై కాల్ చేసిన వారి పేరు నంబర్‌తో పాటు రిసీవ్ చేసుకొనే వ్యక్తికి స్పష్టంగా కనిపిస్తుంది. ఈ సేవ అమలుకు సంబంధించిన చర్చలు చాలా కాలంగా కొనసాగుతున్నాయి. సేవ సాధ్యాసాధ్యాలపై సిఫార్సులు ఇవ్వాలని టెలికమ్యూనికేషన్స్ విభాగం 2022 మార్చిలో ట్రాయ్‌ను సంప్రదించింది. ఆ తర్వాత 2024 ఫిబ్రవరిలో ట్రాయ్ తన తొలి సిఫార్సులను సమర్పించగా.. 2025 సెప్టెంబరులో ఆని పునఃపరిశీలన కోరింది. ఈ నేపథ్యంలో ట్రాయ్ తాజాగా ఇచ్చిన సమాధానంలో ప్రభుత్వ సూచనలను పరిగణనలోకి తీసుకుని కొన్ని కీలక మార్పులతో తన మునుపటి సిఫార్సులను పునరుద్ధరించింది. ఈ సేవ ప్రధానంగా మోసపూరిత, స్పామ్ కాల్స్‌ను అరికట్టడమే లక్ష్యంగా దశలవారీగా ప్రవేశపెట్టబడుతుంది. ఇది అన్ని వినియోగదారులకూ డీఫాల్ట్‌గా యాక్టివ్‌గా ఉంటుంది. కానీ, అవసరమైతే ఆప్షనల్‌గా డిసేబుల్




చేసుకునే అవకాశం ఉంటుంది. వినియోగదారుల పేర్లు ఐజఅ ధృవీకరించిన వివరాల ఆధారంగా చూపిస్తాయి. లైసెన్సింగ్ నియమాల్లో కాలింగ్ లైన్ ఐడెంటిఫికేషన్ నిర్వచనాన్ని విస్తరించి.. కాలింగ్ నేమ్ ను కూడా చేర్చనున్నారు. గోప్యత రక్షణలో భాగంగా.. అఒఎఖీ ఎంచుకున్న వినియోగదారుల పేర్లు మాత్రం ప్రదర్శించబడవు.

వ్యాపార వినియోగదారులు తమ ట్రేడ్ నేమ్ లేదా ట్రేడ్‌మార్క్‌ను కాలర్ ఐడెంటిటీగా చూపించుకునే వీలు ఉంటుంది. కానీ, అది ప్రభుత్వ ధృవీకరణ పక్రియకు లోబడి ఉంటుంది. అలాగే కొత్త మొబైల్ పరికరాల్లో ఫీచర్ తప్పనిసరిగా ఉండేలా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ తో సమన్వయం చేయాలని ట్రాయ్ ప్రకటించింది. ఈ సేవను అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం మార్గదర్శకాలకు అనుగుణంగా సప్లిమెంటరీ సేవగా వర్గీకరించారు. ట్రాయ్ తాజా నిర్ణయం మేరకు టెలికాం ఆపరేటర్లకు ఒక వారంలో కనీసం ఒక సర్కిల్‌లో సేవ ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేసింది. ఆ తర్వాత 60 రోజుల పైలట్ దశ పూర్తి చేసిన అనంతరం దేశవ్యాప్త రోల్‌అవుట్ జరగనుంది. ఈ కొత్త మార్పు ద్వారా కాల్ ట్రాన్స్‌పరెన్సీ పెరగడం, స్పామ్ లేదా మోసపూరిత కాల్స్‌ను సమర్థవంతంగా అరికట్టడం లక్ష్యంగా పెట్టుకున్నారు.

# సిఎం, పిఎం సీటు ఖాళీగా లేదు

## తేజస్వీ, రాహుల్‌కు నిరాశ తప్పదు

## బీహార్ ఎన్నికల ప్రచారంలో అమిత్ షా




పట్నా,**అక్టోబర్ 29 ప్రజావినికిడి,** : బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికల తేదీ సమీపిస్తోన్న నేపథ్యంలో రాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి. ఎన్డీయే, ఆర్జేడీ నేతృత్వంలోని మహాగఠ్‌బంధన్ అధికారాన్ని చేజిక్కించుకోవడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. విపక్ష కూటమి సీఎం అభ్యర్థి తేజస్వీయాదవ్ అని ఇప్పటికే ప్రకటన రాగా.. ఎన్డీయే ముఖ్యమంత్రి అభ్యర్థిపై మాత్రం స్పష్టత లేదు. దానిపైనే విపక్షాలు ప్రశ్నలు సంధిస్తున్నాయి. దాంతో తాము నీతీశ్ నాయకత్వంలో బిహార్ ఎన్నికలకు వెళ్తామని ఇటీవల మోదీ ప్రకటించారు. ఆయనే సీఎంగా కొనసాగుతారని తాజాగా అమిత్ షా స్పష్టంచేయడంతో ఎన్డీయే సీఎం అభ్యర్థి ఎవరన్న అంశంపై ఉన్న సందిగ్ధత వీడిపోయింది. ఈ క్రమంలో రాజకీయాల్లో ఏ సీటూ ఖాళీగా లేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. నీతీశ్ కుమార్ బిహార్ ముఖ్యమంత్రిగా కొనసాగుతారని, కేంద్రంలో నరేంద్రమోదీ ప్రధానిగా ఉంటారని వ్యాఖ్యానించారు. బిహార్‌లో దర్భంగాలో బుధవారం జరిగిన ర్యాలీలో అమిత్ షా కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, ఆర్జేడీపై ఆయన వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ తన కుమారుడు తేజస్వీయాదవ్‌ను ముఖ్యమంత్రిని చేయాలనుకుంటున్నారని, కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీ తన కుమారుడు రాహుల్ గాంధీని పీఎంను చేయాలనుకుంటున్నారని అమిత్ షా విమర్శించారు. కానీ ఆ రెండు స్థానాలు ఖాళీగా లేవంటూ మహాగఠ్‌బంధన్ పార్టీలను ఎద్దేవా చేశారు. ప్రధాని మోదీ బిహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకూర్‌కు భారతరత్న ఇచ్చి.. రాష్ట్ర ప్రతిష్ఠను పెంచారని ఈ ఎన్నికల ప్రచారం సందర్భంగా అమిత్‌షా వ్యాఖ్యానించారు. అలాగే పహల్గాం దాడి గురించి ప్రస్తావించారు. ఆ ఉగ్రదాడి జరిగిన వెంటనే మోదీ ఆపరేషన్ సిందూర్‌కు ఆదేశాలు ఇచ్చారని గుర్తుచేశారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# శ్రేయస్ ఎలాంటి సర్జరీ జరగలేదు

**● బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా వెల్లడి**



సిడ్నీ వేదికగా జరిగిన ఆసీస్ మ్యాచ్‌లో భారత ఆటగాడు శ్రేయస్ అయ్యర్‌కు తీవ్ర గాయం కావడంతో ఆస్పత్రిలో చేరారు. అతడి ప్లీహానికి గాయమవడంతో అంతర్గతంగా రక్తస్రావం జరిగి ఐసీయూలో చేర్చినట్లు వార్తలు వచ్చాయి. శ్రేయస్ అయ్యర్‌కు శస్త్ర చికిత్స జరిగిందని, కనీసం ఎనిమిది వారాల పాటు విశ్రాంతి అవసరమని వైద్యులు సూచించినట్లు క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి. అయితే శ్రేయస్ పరిస్థితిపై బీసీసీఐ మరోసారి స్పందించింది. శ్రేయస్ పరిస్థితి నిలకడగానే ఉన్నట్లు పేర్కొంది. అతడు ఎలాంటి సర్జరీ చేయించుకోవడం లేదని బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా వెల్లడించారు. 'శ్రేయస్ అయ్యర్ పరిస్థితి బాగానే ఉంది. వైద్యులు అనుకున్న దానికంటే వేగంగా శ్రేయస్ రికవరీ అవుతున్నాడు. డాక్టర్ రిజ్వాన్‌తో నిరంతరం టచ్‌లోనే ఉన్నాం. సిడ్నీ ఆసుపత్రిలోనే భారత జట్టు వైద్యుడు కూడా ఉన్నారు. పూర్తిగా కోలుకుని రావడానికి కనీసం ఎనిమిది వారాలు పడుతుందని అనుకుంటున్నాం. కానీ, శ్రేయస్ తీరును చూస్తే ఇంకాస్త ముందుగానే కోలుకున్నా ఆశ్చర్యపోనక్కర్లేదు. వైద్యులు కూడా శ్రేయస్ పరిస్థితి మెరుగుదల బాగా ఉందని తెలిపారు. ఇప్పటికే అతడు తన రోజువారీ కార్యక్రమాలను చేసుకుంటున్నాడు. గాయం తీవ్రంగా అయి ఉండొచ్చు. కానీ ప్రమాదం నుంచి మాత్రం బయటపడ్డాడు. ఇప్పటికే ఐసీయూ నుంచి శ్రేయస్‌ను సాధారణ రూంకు మార్చారు' అని సైకియా వివరించారు. ఇక శ్రేయస్‌కు శస్త్రచికిత్స జరిగినట్లు సోషల్ మీడియాలో వార్తలు వచ్చాయని సైకియా అన్నారు. కానీ అతడికి ఎలాంటి సర్జరీ జరగలేదని చెప్పారు. అయితే శ్రేయస్ ప్లీహంలో అంతర్గత రక్తస్రావం అయ్యిందని, దానిని ఆపేందుకు భిన్నమైన వైద్య ప్రక్రియను చేపట్టినట్లు తెలిపారు. అందుకే, చాలా త్వరగా రికవరీ అవుతున్నాడని పేర్కొన్నారు. ఇలాంటి గాయాలు ఉన్నప్పుడు కనీసం ఏడు రోజులు ఆసుపత్రిలోనే ఉండాలని అన్నారు. వేగంగా కోలుకుంటున్నప్పటికీ శ్రేయస్ కూడా ఆసుపత్రిలోనే ఉంటాడని సైకియా స్పష్టం చేశారు.

# తొలి 3 మ్యాచ్‌లకు నితీష్ దూరం



ఇండియాకు పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. ఆసియా కప్ 2025 ఫైనల్స్‌కు ముందు గాయపడిన హార్దిక్ పాండ్యా ఇప్పటికీ ఆసీస్ పర్యటనలకు అందుబాటులో లేడు. అతని స్థానంలో తెలుగు తేజం, యువ ఆల్ రౌండర్ నితీష్ కుమార్ రెడ్డిని జట్టులోకి తీసుకున్నారు. కానీ గాయం కారణంగా నితీష్ రెడ్డి తొలి మూడు టీ20 మ్యాచ్‌లకు దూరం కానున్నాడు. సిరీస్ ప్రారంభానికి ముందు భారత్‌కు ఇది మైనస్ పాయింట్ కానుంది. నితీష్ అందుబాటులో ఉంటే అటు బ్యాట్, ఇటు బంతితో జట్టుకు సేవలు అందించేవాడు. బీసీసీఐ ఒక ట్వీట్ చేసింది. "ఆల్ రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి మొదటి 3 టీ20లకు దూరం కానున్నాడు. అడిలైడ్‌లో జరిగిన రెండో వన్డేలో ఎడమ క్వాడ్రిస్ప్ గాయం నుంచి కోలుకుంటున్న నితీష్ రెడ్డి మెడకు సంబంధించిన సమస్యతో బాధపడుతున్నాడు. వైద్య బృందం నితీష్ ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షిస్తోంది. నితీష్ త్వరలోనే మ్యాచ్ లకు అందుబాటులోకి వస్తాడని" పేర్కొంది. భారత్ తప్పక గెలవాల్సిన రెండో వన్డేలో రెడ్డి 10 బంతుల్లో 8 పరుగులు మాత్రమే చేసి, 3 ఓవర్ల పాటు బౌలింగ్ చేసి 24 పరుగులు ఇచ్చాడు, అతని ఎకానమీ రేట్ 8.00గా ఉంది. అర్ష్‌దీప్ సింగ్ విషయానికొస్తే, అతని గురించి %దీజజ×% ఎలాంటి అధికారిక అప్‌డేట్ ఇవ్వలేదు. ఎడమచేతి వాటం పేసర్ స్వల్ప ఫిట్‌నెస్ సమస్యతో బాధపడుతున్నట్లు సమాచారం. అడిలైడ్‌లో జరిగిన మ్యాచ్‌లో అతను కొంచెం ఇబ్బంది పడ్డాడు. మెడికల్ స్టాఫ్ వచ్చి గ్రౌండ్ లోకి వచ్చి చెక్ చేసి వెళ్లడం తెలిసిందే.. టీ20 వరల్డ్ కప్ కోసం ఆస్ట్రేలియా జట్టు సన్నద్ధమవుతోంది. టీ20 ఫార్మాట్లో నెంబర్ 1 జట్టు అయిన ఇండియాతో తలపడుతున్నాం. అందుకే ఈ సిరీస్ లో గట్టి పోటీ తప్పదు. టాస్ గెలిస్తే కచ్చితంగా ఫస్ట్ బౌలింగ్ చేయాలనుకున్నాం అని ఆసీస్ తాత్కాలిక కెప్టెన్ మిచెల్ మార్ష్ తెలిపాడు. ఆస్ట్రేలియా): మిచెల్ మార్ష్ (సి), ట్రావిస్ హెడ్, మాథ్యూ షార్ట్, మాట్ రెన్షా, అలెక్స్ కారీ , కూపర్ కానోలీ, మిచెల్ ఓవెన్, నాథన్ ఎల్లిస్, మిచెల్ స్టార్క్, ఆడమ్ జంపా, జోష్ హేజిల్‌వుడ్ భారత్: రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ (సి), విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్, అక్షర్ పటేల్, కెఎల్ రాహుల్ , వాషింగ్టన్ సుందర్, హర్షిత్ రాణా, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ.

# వర్షం కారణంగా మొదటి టీ20 రద్దు





**సూర్యకుమార్, శుభ్‌మాన్ గిల్‌ల విధ్వంసం**

కాన్‌బెర్రాలో వర్షం క్రికెట్ అభిమానుల ఆనందంపై నీళ్లు చల్లింది. భారత్-ఆస్ట్రేలియా మధ్య జరిగిన మొదటి టీ20 మ్యాచ్ రద్దు అయ్యేందుకు కారణమైంది. వర్షం కారణంగా, కేవలం 58 బంతులు మాత్రమే ఆడగలిగారు. ఈ సమయంలో, టీం ఇండియా ఒక వికెట్ నష్టానికి 97 పరుగులు చేసింది. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ -శుభ్‌మాన్ గిల్ ఫోర్లు, సిక్సర్ల వర్షం కురిపించారు. కానీ 10వ ఓవర్‌లో, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం ప్రారంభమైంది. వర్షం ఆగిపోవడానికి గంటన్నర పాటు వేచి ఉన్న తర్వాత కూడా ఆగలేదు. చివరకు చూసిన నిర్వాహకులు మ్యాచ్ రద్దు చేసినట్టు ప్రకటించారు. ఇప్పటికే వర్షం పడుతుందని భావించారు. మ్యాచ్ సకాలంలో ప్రారంభమైనప్పటికీ, ఆరో ఓవర్‌లో వర్షం వచ్చి దాదాపు అరగంట పాటు ఆటను నిలిపివేసింది. ఆ తర్వాత మ్యాచ్‌ను ఒక్కొక్కరికి 18 ఓవర్లకు కుదించారు. వర్షం తర్వాత మ్యాచ్ తిరిగి ప్రారంభమైనప్పుడు, సూర్య, గిల్ దూకుడుగా బ్యాటింగ్ ప్రారంభించారు. ఇద్దరూ ఆస్ట్రేలియన్ బౌలర్లను పూర్తిగా దెబ్బతీశారు, కానీ అకస్మాత్తుగా, 10వ ఓవర్‌లో మళ్ళీ భారీ వర్షం మొదలైంది, మ్యాచ్ తిరిగి ప్రారంభం కాకుండా నిరోధించింది. వర్షం ప్రారంభమైనప్పుడు, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ 24 బంతుల్లో 3 ఫోర్లు, రెండు సిక్సర్లతో 39 పరుగులు చేశాడు. శుభ్‌మాన్ గిల్ 20 బంతుల్లో 4 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 37 పరుగులు చేశాడు. భారత్ కేవలం 9.4 ఓవర్లలో ఒక వికెట్ నష్టానికి 97 పరుగులు చేసింది. టాస్ గెలిచిన ఆస్ట్రేలియా కెప్టెన్ మిచెల్ మార్ష్ మొదట బ్యాటింగ్ చేయాలని నిర్ణయించుకున్నాడు. అయితే, భారత బ్యాట్స్ మెన్ తన నిర్ణయం తప్పని నిరూపించుకున్నాడు. అభిషేక్ శర్మ 14 బంతుల్లో 19 పరుగులు చేసి నాలుగు ఫోర్లు బాదాడు. నాథన్ అలెన్ అభిషేక్ ను అవుట్ చేశాడు. సూర్యకుమార్ యాదవ్ 24 బంతుల్లో 39 పరుగులు చేశాడు, శుభ్‌మన్ గిల్ 20 బంతుల్లో అజేయంగా 37 పరుగులు చేశాడు. గిల్ నాలుగు ఫోర్లు, ఒక సిక్సర్ బాదగా, సూర్య మూడు ఫోర్లు, రెండు సిక్సర్లు బాదాడు. ఆస్ట్రేలియా తరఫున, జోష్ హాజిల్‌వుడ్ 3 ఓవర్లలో 24 పరుగులు ఇచ్చాడు. మాథ్యూ కున్హెమాన్ 2 ఓవర్లలో 22 పరుగులు, మార్కస్ స్టెయిన్స్ 1 ఓవర్లో 10 పరుగులు, నాథన్ ఎల్లిస్ 1.4 ఓవర్లలో 25 పరుగులు ఇచ్చాడు. జేవియర్ బార్ట్లెట్ 2 ఓవర్లలో 16 పరుగులు ఇచ్చాడు. ఆస్ట్రేలియాతో జరిగిన తొలి టీ20లో భారత టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ రికార్డు నెలకొల్పాడు. ఈ విధ్వంసక బ్యాట్స్‌మన్ రెండు సిక్సర్లు కొట్టి, టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లలో 150 సిక్సర్లు కొట్టిన ప్రపంచంలో ఐదో ఆటగాడిగా నిలిచాడు. ఈ జాబితాలో రోహిత్ శర్మ అగ్రస్థానంలో ఉన్నాడు, అతను ఫార్మాట్ నుంచి రిటైర్ అయ్యే ముందు 159 మ్యాచ్‌ల్లో 205 సిక్సర్లు కొట్టాడు. ఈ మ్యాచ్‌లో మూడో స్థానంలో వచ్చిన సూర్యకుమార్ యాదవ్ తన దూకుడు విధానాన్ని కొనసాగించాడు. 10వ ఓవర్ మూడో బంతికి ఇన్నింగ్స్‌లో తన రెండో సిక్స్‌తో 150వ టీ20ఐ సిక్స్‌ను పూర్తి చేశాడు.

# పోరాడి ఓడిన టైటాన్స్

**క్వాలిఫయర్-2లోపుణెరి పల్టన్ విజయం**



న్యూఢిల్లీ: ప్రొ కబడ్డీ లీగ్‌లో తెలుగు టైటాన్స్ కథ ముగిసింది. బుధవారం హోరాహోరీగా జరిగిన క్వాలిఫయర్-2లో టైటాన్స్ 45-50తో పుణెరి పల్టన్ చేతిలో పరాజయం పాలైంది. చివరి 3 నిమిషాల్లో స్టార్ రైడర్ ఆదిత్య షిండే ఐదు పాయింట్ల సూపర్ రైడ్‌తో మ్యాచ్‌ను పల్టన్‌వైపు తిప్పాడు. ఈ మ్యాచ్‌లో గెలిచిన పుణెరి పల్టన్ శుక్రవారం జరిగే టైటిల్ పోరులో దబాంగ్ ఢిల్లీతో తాడోపేడో తేల్చుకోనుంది. టైటాన్స్ ప్లేయర్ భరత్ 23 పాయింట్లతో టాప్ స్కోరర్‌గా నిలిచినా జట్టును గెలిపించలేక పోయాడు. ఫస్టాఫ్ చివరికి టైటాన్స్ 24-20తో పైచేయిగా నిలిచింది.

# వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో అగ్ర స్థానానికి రోహిత్

## 38ఏళ్ల వయసులో వరల్డ్ రికార్డ్

**● ఐసీసీ వన్డే క్రికెట్ ర్యాంకింగ్స్ విడుదల**



ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ తాజాగా వన్డే క్రికెట్ ర్యాంకింగ్స్‌ను విడుదల చేసింది. ఇందులో భారత మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ సంచలనం సృష్టించాడు. ఆస్ట్రేలియాలో వన్డే సిరీస్‌లో అద్భుతమైన ప్రదర్శన తర్వాత అతను వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో అగ్ర స్థానానికి చేరుకున్నాడు. ఈ క్రమంలో అతడు టీమ్ఇండియా టెస్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌ను వెనక్కి నెట్టి ఆ స్థానానికి చేరుకున్నాడు. ఇటీవలే ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్‌లోని మొదటి మ్యాచ్‌లో కేవలం 8 పరుగులతో బ్యాట్స్‌మెన్‌గా వెనుదిరిగాడు రోహిత్ శర్మ. అయితే రెండో, మూడో మ్యాచ్‌ల్లో అద్భుతంగా రాణించాడు. 2వ వన్డేలో రోహిత్ శర్మ 73 పరుగులు చేయగా.. ముచ్చటగా మూడో వన్డేలో సెంచరీ చేయడమే కాకుండా 121 రన్స్‌తో నాటౌట్‌గా నిలిచాడు. మొత్తం సిరీస్‌లో రోహిత్ శర్మ అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. అతను 3 మ్యాచ్‌ల్లో 202 పరుగులు చేశాడు. శుభ్‌మాన్ గిల్ గతంలో ఐసీసీ వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో ఉన్నాడు. అయితే, ఇప్పుడు అతను మూడో స్థానానికి పడిపోయాడు. గిల్ 745 రేటింగ్ పాయింట్లతో ఉన్నాడు. ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన ఇబ్రహీం జద్రాన్ 764 రేటింగ్ పాయింట్లతో రెండవ స్థానంలో ఉన్నాడు. ఆస్ట్రేలియా సిరీస్ తర్వాత, రోహిత్ శర్మ రెండు స్థానాలు ఎగబాకి 781 రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానానికి చేరుకున్నాడు. ఆస్ట్రేలియాతో జరిగిన మూడు వన్డేల సిరీస్ మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీకి అంతగా గుర్తుండిపోయేది కాదు. మూడో వన్డేలో అతను 74 పరుగులు చేసినప్పటికీ.. కోహ్లీ గతంలో వరుసగా రెండు వన్డేల్లో డకౌట్ అయ్యాడు. ఇది అతని ఐసీసీ ర్యాంకింగ్స్‌పై ప్రభావం చూపింది. కోహ్లీ ఒక స్థానం దిగజారి టాప్-5 కంటే ఇంక దిగిపోయాడు. కోహ్లీ ప్రస్తుతం 745 రేటింగ్ పాయింట్లతో ఆరో స్థానంలో ఉన్నాడు. రోహిత్, విరాట్ సుదీర్ఘ విరామం తర్వాత భారతదేశం తరపున ఆడుతున్నారు. ఇద్దరు అనుభవజ్ఞులు ఇప్పుడు దక్షిణాఫ్రికాతో జరిగే వన్డే సిరీస్‌లో ఆడుతున్నారు.

# అమ్మాయిలకు అగ్నిపరీక్ష


**నేడుఆస్ట్రేలియాతో భారత్ సెమీస్ వన్డే వరల్డ్ కప్**

నవీ ముంబై: కొంచెం కష్టానికి మరికొంత అదృష్టం కలిసొచ్చి వరల్డ్ కప్‌లో సెమీఫైనల్‌కు చేరిన భారత జట్టు ఇప్పుడిక అసలు సిసలు సవాలుకు సిద్ధమైంది. గురువారం జరిగే రెండో సెమీఫైనల్లో పటిష్టమైన ఆస్ట్రేలియాతో తలపడనుంది. ఈ సందర్భంగా డెర్బీలో జరిగిన 2017 ప్రపంచ కప్ సెమీఫైనల్లో ఆస్ట్రేలియా జట్టుపైనే ప్రస్తుత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ చేసిన అసామాన ప్రదర్శన గుర్తు చేసుకోవాలి. ఆ మ్యాచ్‌లో ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకు పడిన కౌర్ కేవలం 115 బంతులలో అజేయంగా 171 పరుగులు చేసి భారత్‌కు అపురూప విజయం అందించింది. మరి..ఈసారి సెమీఫైనల్లోనూ కౌర్ సారథ్యంలోని మన అమ్మాయిలు ఆ మ్యాచ్ ఫలితాన్ని పునరావృతం చేస్తారేమో చూడాలి. కానీ ఈసారి టోర్నీలో హర్మన్ సేన నిలకడైన ప్రదర్శన కనబర్చలేకపోయింది. వరుసగా మూడు పరాజయాలు చవిచూడడమే అందుకు ఉదాహరణ.

సెమీసకు ముందు కీలక బ్యాటర్ ప్రతీక రావల్ గాయంతో వైదొలగడం భారత్‌కు పెద్ద దెబ్బ. దాంతో దూకుడైన బ్యాటింగ్ చేసే షఫాలీ వర్మను ప్రతీక స్థానంలో తీసుకున్నారు. ఆస్ట్రేలియాపై ఒత్తిడి తెచ్చే ఉద్దేశంతో..మంధానతో కలిసి షఫాలీని ఓపెనింగ్ చేయిస్తారా? లేదంటే ఆరో బౌలర్‌కు చోటు కల్పించేందుకు హర్లీన్ డియోల్‌ను ఓపెనర్‌గా పంపుతారా.. అనేది చూడాలి. అలాగే..బంగ్లాదేశ్‌పై గత మ్యాచ్‌లో పదునైన బౌలింగ్‌తోపాటు చురుకైన ఫీల్డింగ్‌తో ఆకట్టుకున్న స్పిన్నర్ రాధా యాదవ్‌ను కొనసాగిస్తారా అనేదీ ఆసక్తికరం. ఈ సారి టోర్నమెంట్‌లో స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేకపోయిన కెప్టెన్ కౌర్..ఎనిమిదేళ్ల నాటి సెమీస్ ఇన్నింగ్స్ స్ఫూర్తిగా ఆస్ట్రేలియాపై మరోసారి విరుచుకు పడాలన్నది అభిమానుల ఆకాంక్ష. మరోవైపు ఇప్పటికే ఒక సెంచరీ, రెండు హాఫ్ సెంచరీలతో సూపర్ ఫామ్‌లో ఉన్న మంధాన అదే జోరు కొనసాగించాల్సి ఉంటుంది. అయితే బౌలర్లు ధారాళంగా పరుగులిస్తుండడం ఆందోళన కలిగిస్తోంది. ఈనేపథ్యంలో పటిష్టమైన ఆస్ట్రేలియా బ్యాటర్లను నిలువరించాలంటే మన బౌలర్లు శక్తికి మించి సత్తా చాటాల్సిందే.



# సినిమాలకు సూపర్‌స్టార్ గుడ్ బై?.. కోలీవుడ్‌లో మళ్లీ హాట్ టాపిక్!



భారతీయ సినీ పరిశ్రమలో 'సూపర్‌స్టార్' అనే పదానికి చిరునామాగా నిలిచిన రజనీకాంత్ సినిమాల నుంచి తప్పుకోనున్నారా? ఆయన రిటైర్మెంట్‌పై కోలీవుడ్ వర్గాల్లో మరోసారి జోరుగా చర్చ జరుగుతోంది. 75 ఏళ్ల వయసులోనూ యువ హీరోలతో పోటీపడుతూ బాక్సాఫీస్‌ను షేక్ చేస్తున్న తలైవా, త్వరలోనే నటనకు స్వస్తి పలకనున్నారనే వార్తలు ఆయన అభిమానులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి.ప్రస్తుతం రజనీకాంత్ 'జైలర్' చిత్రానికి సీక్వెల్‌గా వస్తున్న 'జైలర్ 2' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ఈ సినిమా తర్వాత గతంలో 'అరుణాచలం' వంటి బ్లాక్‌బస్టర్ అందించిన దర్శకుడు సుందర్ సి దర్శకత్వంలో ఓ ప్రాజెక్టుకు అంగీకరించినట్లు సమాచారం. ఆ తర్వాత లోకనాయకుడు కమల్ హాసన్‌తో కలిసి, దర్శకుడు నెల్సన్ దిలీప్‌కుమార్ తెరకెక్కించే భారీ మల్టీస్టారర్‌లో నటించనున్నారు.
అయితే, ఈ చిత్రమే రజనీకాంత్ కెరీర్‌లో చివరి సినిమా కాబోతోందని తమిళ సినీ వర్గాల్లో గట్టిగా ప్రచారం జరుగుతోంది.ఇటీవల కాలంలో రజనీకాంత్ ఆధ్యాత్మికత వైపు ఎక్కువగా మొగ్గు చూపుతున్నారు. సినిమాల మధ్య విరామం దొరికినప్పుడల్లా హిమాలయాలకు వెళ్తుండటంతో ఆయన రిటైర్మెంట్ వార్తలకు మరింత బలం చేకూరుతోంది. అయితే, 'నా ఊపిరి ఉన్నంతవరకు నటిస్తూనే ఉంటాను' అని సూపర్‌స్టార్ గతంలో పలుమార్లు స్పష్టం చేశారు. గతంలోనూ ఇలాంటి వదంతులు వచ్చినప్పటికీ, అవన్నీ అవాస్తవాలని తేలిపోయాయి. అయినప్పటికీ, తాజా ప్రచారంతో ఈసారి ఆయన కచ్చితంగా రిటైర్మెంట్ నిర్ణయం తీసుకుంటారనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి.ఈ వార్తలతో ఆయన అభిమానులు తీవ్ర నిరాశ వ్యక్తం చేస్తున్నారు. "తలైవా లేకుండా తమిళ సినీ పరిశ్రమను ఊహించుకోలేం" అంటూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. మరి ఈ వదంతులపై రజనీకాంత్ లేదా ఆయన ప్రతినిధులు స్పందిస్తారో, లేక ఎప్పటిలాగే మౌనంగా ఉంటారో వేచి చూడాలి

# చిరుతో సినిమా నా కల..

## మాళవిక మోహనన్




మెగాస్టార్ చిరంజీవి, డైరెక్టర్ బాబీ కాంబినేషన్‌లో రాబోతున్న 'మెగా 158' సినిమాలో హీరోయిన్‌గా నటిస్తున్నట్లు వస్తున్న వార్తలపై నటి మాళవిక మోహనన్ స్పష్టత ఇచ్చారు. ఆ వార్తల్లో ఎలాంటి నిజం లేదని, అవన్నీ వదంతులేనని ఆమె తేల్చిచెప్పారు. ఈ మేరకు సోషల్ మీడియా ద్వారా ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు."మెగా 158 చిత్రంలో నేను నటిస్తున్నట్లు ఆన్‌లైన్‌లో ప్రచారం జరుగుతోంది. ఐకానిక్ స్టార్ చిరంజీవి గారితో ఏదో ఒక రోజు స్క్రీన్ పంచుకోవాలనే కోరిక నాకు బలంగా ఉంది. కానీ, ప్రస్తుతానికి నేను ఆ ప్రాజెక్ట్‌లో భాగం కావడం లేదు. దయచేసి ఆ వదంతులను నమ్మవద్దు" అని మాళవిక తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఆమె ప్రకటనతో చిరంజీవి సరసన నటించబోయే హీరోయిన్‌పై గత కొద్ది రోజులుగా సాగుతున్న ఊహాగానాలకు తెరపడినట్లయింది.
'వాల్తేరు వీరయ్య' వంటి బ్లాక్‌బస్టర్ హిట్ తర్వాత చిరంజీవి, బాబీ కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా కావడంతో 'మెగా 158'పై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమా త్వరలోనే సెట్స్‌పైకి వెళ్లనుంది. మాళవిక స్పష్టత ఇవ్వడంతో ఈ చిత్రంలో నటించబోయే అసలు కథానాయిక ఎవరనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. దీనిపై చిత్ర బృందం త్వరలోనే అధికారిక ప్రకటన చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# తీర ప్రాంతంలో రౌడీ-రాణీ మధ్య రొమాన్స్!




విజయ్ దేవరకొండ, కీర్తి సురేష్ జంటగా రవి కిరణ్ కోలా దర్శకత్వంలో రౌడీజనార్దన్ తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. గ్రామీణ నేపథ్యంలో సాగే యాక్షన్ డ్రామాగా రూపొందుతుంది. ప్రేమ, రాజకీయం అంశాలను ఆధారంగా చేసుకుని అల్లిన స్క్రిప్ట్ ఇది. ఇందులో విజయ్ పాత్ర మాస్ కోణంలో ఉంటుందని..హీరో పాత్రకు ధీటుగా హీరోయిన్ రష్మిక పాత్ర కూడా ఉంటుందని ప్రచారంలో ఉంది. జనార్దన్ పాత్ర రౌడీ తరహాలో ఉంటే? రౌడీ రాణిలా కీర్తి పాత్ర ఉంటుందని వినిపిస్తోంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించి షూటింగ్ అప్ డేట్ తెరపైకి వచ్చింది. రొమాన్స్ పీక్స్ లో ఉంటుందా: ప్రస్తుతం మహారాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న ఓ తీర ప్రాంతంలో చిత్రీకరణ జరుపుకుంటోంది. ఇదే సినిమాకు సంబంధించిన తొలి షెడ్యూల్ గా వినిపిస్తోంది. దీనిలో భాగంగా విజయ్-కీర్తి సురేష్ లపై రొమాంటిక్ సన్నివేశాలు చిత్రీకరిస్తున్నట్లు సమాచారం. రొమాన్స్ నేపథ్యంలో వచ్చే సన్నివేశాలు సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా ఉంటాయంటున్నారు. ఇద్దరి మధ్య రొమాంటిక్ సన్నివేశాలు రెగ్యులర్ రొమాన్స్ కు భిన్నంగా ఉంటాయని చెబుతున్నారు.
రొమాంటిక్ సన్నివేశాలు విజయ్ దేరకొండకు కొత్తేం కాదు. ఇప్పటి వరకూ నటించిన చాలా సన్నివేశాల్లో రొమాంటిక్ సన్నివేశాల్లో తనదైన మార్క్ వేసాడు. రొమాంటిక్ భామగా కనెక్ట్ అవుతుందా: అర్జున్ రెడ్డి%-, -%గీతగోవిందం%-, -%డియర్ కామ్రేడ్ సహా చాలా చిత్రాల్లో తనదైన మార్క్ వేసాడు. కానీ కీర్తి సురేష్ మాత్రం రొమాంటిక్ హీరోయిన్ గా ఇంతవరకూ హైలైట్ కాలేదు. తొలి నుంచి అమ్మడు డీసెంట్ పాత్రలు పోషించుకుంటూ వచ్చింది. హీరోలతో రొమాంటిక్ సన్నివేశాలున్న సినిమాలకు దూరమైంది. ఆ రకంగా చాలా అవకాశాలు కూడా కోల్పోయింది. హీరోయిన్ల రేసులో వెనుకబాటుకు కారణం కూడా అదే. కానీ సర్కారు వారి పాట నుంచి కీర్తి కూడా పంథా మార్చింది. గ్లామర్ బ్యూటీ గాహైలైట్ అయ్యే ప్రయత్నాలు మొదలు పెట్టింది. కానీ ఆ తర్వాత ఆ రకంగా తనను ప్రూవ్ చేసుకునే అవకాశాలు రాలేదు. రెట్టింపు క్రేజ్ తథ్యం: దసరా లో మాస్ పాత్ర పోషించినా? అందులో రొమాంటిక్ యాంగిల్ హైలైట్ కాదు. భోళా శంకర్ లో సిస్టర్ పాత్రకే పరిమితమైంది. బాలీవుడ్ సినిమా బేబి జాన్ లో అటెంప్ట్ చేసింది. కానీ అది హిందీ సినిమా కావడంతో తెలుగు వరకూ చేరలేదు. ఈ నేపథ్యంలో రౌడీ జనార్దన్ రూపంలో రొమాంటిక్ భామగా ప్రూవ్ చేసుకునే అవకాశం వచ్చింది. వివాహ బంధంలోకి అడుగు పెట్టిన నేపథ్యంలో నటిస్తోన్న తొలి రొమాంటిక్ చిత్రం కూడా ఇదే అవుతుంది. కీర్తి సురేష్ రొమాంటిక్ రోల్స్ తో యువతకు కనెక్ట్ అయితే అమ్మడి క్రేజ్ రెట్టింపు అవుతుందడనంలో ఎలాంటి సందేహం లేదు.



# ఒకేరోజు రెండు బ్లాక్ బస్టర్ సినిమాలు ఓటీటీలో!

ఒకే రోజున రెండు బ్లాక్ బస్టర్ సినిమాలు ఓటీటీ ఫ్లాట్ ఫామ్ పైకి రావడానికి సిద్ధమయ్యాయి. ఒకటి రిషబ్ శెట్టి కథానాయకుడిగా నటించిన 'కాంతార చాప్టర్ -1' అయితే, మరొకటి కల్యాణి ప్రియదర్శన్ ప్రధానమైన పాత్రను పోషించిన 'లోకా -చాప్టర్ 1: చంద్ర'. ఒకటి 800 కోట్లకుపైగా వసూళ్లను రాబట్టిన కన్నడ సినిమా అయితే, మరొకటి 300 కోట్లకి పైగా కొల్లగొట్టిన మలయాళ మూవీ. ఈ రెండు సినిమాలు ఈ నెల 31వ తేదీ నుంచి ఓటీటీ ప్రేక్షకులను పలకరించనున్నాయి.'కాంతార చాప్టర్ -1' సినిమా ఓటీటీ హక్కులను అమెజాన్ ప్రైమ్ వారు దక్కించుకున్నారు. ఈ నెల 31వ తేదీ నుంచి ఈ సినిమాను కన్నడతో పాటు, తెలుగు .. తమిళ .. మలయాళ భాషల్లో స్ట్రీమింగ్ చేయనున్నారు. 'కాంతార' అడవులను ఆక్రమించడానికీ .. అక్కడి గిరిజనులను అణగదొక్కడానికి ఒక రాజు ప్రయత్నిస్తాడు. అడవినీ .. తనవారిని కాపాడుకోవడానికి ఆ నాయకుడు ఏం చేశాడు? అనేదే కథ. ఇప్పటికీ థియేటర్స్ లో ఆడుతున్న ఈసినిమా ఓటీటీ కి వస్తుండటం విశేషం. ఇక 'లోకా -చాప్టర్ 1: చంద్ర' విషయానికి వస్తే, దుల్కర్ సల్మాన్ నిర్మించిన ఈ సినిమాకి డొమినిక్ అరుణ్ దర్శకత్వం వహించాడు. ఈ సినిమాలో చంద్ర అనే పాత్రలో కల్యాణి ప్రియదర్శన్ నటించింది. అతీంద్రియ శక్తులను దాచిపెట్టి ఒక సామాన్య యువతిగా రోజులు గడుపుతూ ఉంటుంది. చంద్రపై మనసు పారేసుకున్న సన్నీ, ఆమెకి అతీంద్రియ శక్తులు ఉన్నాయని తెలుసుకుంటాడు. ఫలితంగా ఏం జరుగుతుందనేది కథ. ఇక ఇదే రోజున 'జీ 5'లో 'మారిగల్లు' అనే కన్నడ సిరీస్ స్ట్రీమింగ్ కి రానుంది.







# గ్లోబల్ గా ఇది పవర్ స్టార్ స్టామినా..!

పవన్ కళ్యాణ్ హీరోగా సాహెూ సుజీత్ దర్శకత్వంలో వచ్చిన ఓజీ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. రెగ్యులర్ సినీ ప్రేక్షకులు పెదవి విరిచినా, పవన్ కళ్యాణ్ వీరాభిమానులు మాత్రం ఓజీ సినిమాను నెత్తిన ఎత్తుకున్నారు. తెలుగు రాష్ట్రాల్లో రెండు వారాల పాటు ఓజీ ఫీవర్ ఓ రేంజ్ లో ఊపేసిన విషయం తెల్సిందే. ఓజీ సినిమాను కేవలం ఫ్యాన్స్ కోసమే అన్నట్లుగా దర్శకుడు సుజీత్ రూపొందించిన తీరు, దానికి తమన్ అందించిన సంగీతం మరో లెవల్ అన్నట్లుగా చెప్పుకోవచ్చు. తమన్ ప్రతి సీన్‌కు ఇచ్చిన ఎలివేషన్ చూసి చాలా మంది షాక్ అయ్యారు. పవన్ ఫ్యాన్స్ ను ఇప్పటి వరకు ఈ స్థాయిలో ఊపేసింది ఎవరూ లేరు అంటూ తమన్, సుజీత్ గురించి సోషల్ మీడియాలో ప్రముఖంగా చెప్పుకుంటున్నారు. ఇప్పుడు ఓజీ ఓటీటీలో సందడి చేస్తోంది. పవన్ కళ్యాణ్ ఓజీ నెట్‌ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్... ప్రముఖ ఓటీటీ నెట్‌ఫ్లిక్స్‌లో ఓజీ సినిమా స్ట్రీమింగ్ ఇప్పటికే మొదలైంది. థియేట్రికల్ రిలీజ్ అయిన నాలుగు వారాల తర్వాత ఈ సినిమాను ఓటీటీలో నెట్‌ఫ్లిక్స్ స్ట్రీమింగ్ మొదలు పెట్టింది. థియేట్రికల్ రిలీజ్ సమయంలో చూసిన ప్రేక్షకులు, చూడని ప్రేక్షకులు అంతా కూడా నెట్‌ఫ్లిక్స్ లో ఓజీ ని తెగ స్ట్రీమింగ్ చేయడం ఖాయం అని మొదటి నుంచే అంతా అనుకున్నారు. అనుకున్నట్లుగానే ఓటీటీ లో ఓజీ సినిమాకు అద్భుతమైన స్పందన దక్కింది. నెట్‌ఫ్లిక్స్ ఇచ్చిన స్టాట్స్ ప్రకారం 23 అక్టోబర్ నుంచి 26 అక్టోబర్ వరకు ఏకంగా 3.2 మిలియన్‌ల వ్యూస్ ఓజీ సినిమా సొంతం చేసుకుంది. కేవలం నాలుగు రోజుల్లో ఈ స్థాయి వ్యూస్ రాబట్టడం ద్వారా పలు సినిమాల ఆల్ టైమ్ వ్యూస్ ను ఈ సినిమా క్రాస్ చేసిందని ఓటీటీ విశ్లేషకులు, సోషల్ మీడియాలో నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613